# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 28, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు




## కొలిక్కి వస్తున్న కొండగట్టు చోరీ కేసు



2లో..





## కాళేశ్వరం వచ్చింది..
# కార్మికులను ముంచింది

దాహమో రామచంద్ర అంటున్న కార్మికులు

ఎవ్వరికీ పట్టని కార్మికుల దాహం

తాగునీటికై కార్మికుల ఎదురు చూపులు

గోదావరిఖని, ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్ట్ వచ్చింది అంటే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, ప్రభుత్వానికి గర్వకారణంగా ఉంది. అదే తెలంగాణ రాష్ట్రసాధనోద్యమంలో కీలక పాత్ర పోషించి రాష్ట్ర సాధన తేలే వరకు తెగించి కొట్లాడి సుదీర్ఘ సమ్మెలు సైతం చేసిన సింగరేణి కార్మికులకు కనీసం తాగునీరు ఇవ్వడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రయత్నం చేయడం లేదో ఇక్కడి ప్రజలకు, ముఖ్యంగా కార్మికులకు అంతుపట్టని సమస్యగా తయారైంది. నిజానికి తెలంగాణ ఉద్యమకారులు, రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు హయాంలో సింగరేణి కార్మికులకు కష్టం వచ్చినది.



2వ పేజీలో...

## పండుటాకులకు
# భరోసా



ఎల్లారెడ్డిపేటలో సంరక్షణ కేంద్రం

రాష్ట్రంలోనే ఇదే తొలి వృద్ధుల సంరక్షణ కేంద్రం

మంత్రి కేటీఆర్ ఆదేశాలతో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు

సంరక్షణ కేంద్రంలో అన్ని సౌకర్యాలతో కూడిన 25 పడకలు

నేడు ప్రారంభించనున్న మంత్రి కేటీఆర్



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: నడక నేర్పిన అమ్మ... నడత నేర్పిన నాన్న... కానివారవుతున్నారు. రక్త మాంసాలు పచ్చిఇచ్చిన తల్లిదండ్రుల ఆస్తిపాస్తులను మాత్రం సొంతం చేసుకుంటున్నారు. కానీ పండుటాకులను గాలికొదిలేసిన సంఘటనలు అనేకం చూస్తూనే ఉన్నాం. పిల్లలకు అక్షరాలు నేర్పించి వృద్ధిలోకి తీసుకొచ్చి ఓ ఇంటి వాళ్లను చేసిన పండులాకులను మాత్రం పట్టించుకోవడం లేదు. ఆదరించే దిక్కులేక తలదాచుకునే చోటు దొరకక్క అవస్థలు పడుతున్న వారు తలదాచుకోవడానికి భరోసా ఇచ్చేల మంత్రి కేటీఆర్ ఆదేశాలతో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఓ వృద్ధుల సంరక్షణ కేంద్రం సిద్ధమైంది.

2 లో..

### కింగ్ ఫిషర్ విక్రయించడం లేదని
## ప్రజావాణిలో దరఖాస్తు



2లో...

జగిత్యాల,ప్రభాతవార్త : జగిత్యాల జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని లిక్కర్ వ్యాపారులు కింగ్ ఫిషర్ బీర్లు విక్రయించడం లేదని ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు చర్చనీయాంశంగా మారింది.



2 లో..



# కష్టాల్లో కార్యదర్శులు

ప్రతి పనిలో కార్యదర్శి కీలకం

గతంలో కొత్త చట్టంతో తంటాలు

జనవరి వేతనం నేటికి అందలేదు

రామగిరి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త: బంగారు తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లాలో పని చేస్తున్న జూనియర్ కార్యదర్శులకు జనవరి నెల వేతనం ఫిబ్రవరి నెల ముగుస్తున్నా జమ కాలేదు. దీంతో జిల్లాలో పని చేస్తున్న 196 మందిపైగా కార్యదర్శులు వేతనాల అందక కుటుంబ పోషణకు అనేక అప్పులు చేస్తున్నారు. దీంతో నెల మారో నెల ముగింపు క్రమంలో వచ్చిన వేతనంను చేసిన అప్పుల వడ్డీలకు, చక్రవడ్డీలు చెల్లిస్తూ నిత్యం కష్టాలతోనే జూనియర్ కార్యదర్శులు విధుల్లో కొనసాగుతున్నారు.

# కాళేశ్వరం వచ్చింది... కార్మికులను ముంచింది

మొదటి పేజీ తరువాయి...



అంటే ఆ కష్టాలు నా హయాంలో రాకూడదు. సింగరేణి కార్మికులు తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని కార్మికులు భుజస్కందాలపై ఎత్తుకొని ఉద్యమాన్ని నడిపించిన నల్ల సూర్యులు అని, కార్మికుల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేయాలని కార్మికులు భావిస్తున్నారు. గోదావరి నది ఒడ్డున ఉన్న సింగరేణి కార్మిక వర్గం కనీసం తాగునీరు లేక కలుషితమైన నీరు తాగ లేక రోగాల భారిన పడి కొట్టు మిట్టాడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. ఇటు సింగరేణి యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పర్యవేక్షించడం లేదు. ఫలితంగా కార్మికులే అనారోగ్యంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి కాళేశ్వరం ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప మైలేజీ ఇచ్చింది. కాళేశ్వరం వాటర్ రాష్ట్రంలోని రైతాంగ సమస్యలు పరిష్కారం నూటికి నూరు శాతం పరిష్కారం జరిగాయి. నిజానికి రైతే రాజు అన్న సందంగా ఉన్నారు. కానీ కార్మికులకు కనీస తాగునీరు లేకపోవడం ఇబ్బందికరంగా ఉంది. కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ నిల్వ చేసే సుందిళ్ల బ్యారేజీ బ్యాక్ వాటర్ మొత్తం గోదావరిఖని పరివాహక ప్రాంతం నిండి ఉంటుంది. ఇందులో భాగంగా గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం పూర్తిగా నిండిపోయింది. దరిమిలా గోదావరి వాటర్ పూర్తి స్థాయిలో కలుషితం అయిందని పర్యావరణ పరిరక్షణ కోసం ఆరాట పడే వారు భావిస్తున్నారు. ఈ ప్రాంతంలో తాగునీరుగా ఉపయోగించరాదని సూచించబడుతుంది. ఈ నివేదిక ఆధారంగా ఇక్కడి నుంచి కలుస్తున్న కార్మికుల కాలనీల నుంచి వచ్చే నీరుతో నిరంతా కలుషితం అవుతుంది. ఇక్కడి నీరు పూర్తిగా కలుషితం కావడం వలన గోదావరి లోపల దాదాపు వంద మీటర్ల దూరం నుంచి ఇన్‌ఫిల్టరేషన్ పద్ధతి ద్వారా తాగునీరు లోపలి నుంచి పైపుల ద్వారా పంపింగ్ చేసి ట్యాంకులు నింపుతూ తాగునీరును సింగరేణి యాజమాన్యం కార్మికులకు సరఫరా చేస్తుంది. అయితే ప్రస్తుతం ఈ పద్ధతి ద్వారా పంపింగ్ చేస్తున్న ప్రాంతంలో లోపల మురుగు వంద చేరి నీరు రావడానికి అంతరాయం కలుగుతుంది. ఈ ప్రాంతంలో అలా పేరుకుపోయిన వందు మలినాలు తొలగించడం వల్ల గడిచిన రెండు, మూడు నెలల నుంచి నీరు సరఫరా చేయడానికి అనేక ఆటంకాలు వస్తున్నాయి. ప్రస్తుతం సింగరేణి పంపనుల ద్వారా మురుగు నీరు, లేదా పచ్చని రంగుతో నీరు వస్తుంది. ఇలాంటి ఇబ్బందులను తాత్కాలికంగా తొలగించడానికి సింగరేణి యాజమాన్యం కార్మికుల కాలనీలలో ఆర్ఓ వాటర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేసింది. ఇది తాత్కాలికంగా అంత ఆశించిన ఫలితంగా లేదు. వేలాది లీటర్ల సామర్థ్యం కలిగిన పంపులు ఏర్పాటు చేసి ఈ రకమైన ఆర్వో వాటర్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇది పెద్ద ప్రయోజనం కాదని సింగరేణి యాజమాన్యం మిషన్ భగీరథ కేంద్రం ఉపయోగించి ఒక ప్రతిపాదనలు చేయాలని, అందుకోసం కోల్ బెల్ట్ ఏరియాకు చెందిన ప్రజాప్రతినిధులు ముందు వరుసలో ఉంటే కార్మికుల తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని, ఈ ప్రాంత ప్రజలు, పలువురు ప్రముఖులు భావిస్తున్నారు.

# పండులాకులకు భరోసా

మొదటి పేజీ తరువాయి...






మలి సంధ్యలో ఆదరణకు నోచుకోలేని దుస్థితి లో ఉన్న వృద్ధులు చివరి దశలో ఆత్మ గౌరవంతో బతికేందుకు మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో ఈ సంరక్షణ కేంద్రం రూపుదిద్దుకుంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వృద్ధుల సంరక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇది రాష్ట్రంలోనే తొలి వృద్ధుల సంరక్షణ కేంద్రంగా రికార్డుకెక్కనుంది. పిల్లలు నిరాకరించిన వృద్ధ తల్లిదండ్రులు, నిర్లక్ష్యానికి గురైన వృద్ధులు, ఎవరు లేని వ్యక్తులకు ఈ కేంద్రంలో ఆశ్రయం కల్పించనున్నారు. 40 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ సంరక్షణ కేంద్రాన్ని మంగళవారం రాష్ట్ర మున్సిపల్, ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభించనున్నారు. ఈ కేంద్రంలో అన్ని వసతులు కల్పించారు. తొలి దశలో 25 పడకలతో ఏర్పాటు చేయగా అన్ని పడకలకు దోమ తెరలు కూడ ఏర్పాటు చేశారు. పుస్తక పఠనాభిలాషు కోసం గ్రంథాలయం, మానసికోల్లాసం కోసం యోగా, ఆటగది లాంటి ఆధునిక వసతులతో తీర్చిదిద్దారు. కలక్షేపానికి టీవీలను కూడ ఏర్పాటు చేశారు. అలాగే వార్త పత్రికలు అందుబాటులో ఉంచడంతో పాటు వైకుంఠపాళి, క్యారం బోర్డులు తదితర వాటిని ఏర్పాటు చేశారు. కూర్చుని మాట్లాడుకునేందుకు ఒక వేదికను ఏర్పాటు చేశారు. వ్యాయామం చేసేందుకు అవసరమైన సాధనాలు, ఫిజియోథెరపీ పరికరాలను అందుబాటులో ఉంచారు. ప్రత్యేకంగా స్నానపు గదులు, మరుగుదొడ్లు, భవనం ఆవరణలో రంగు రంగుల పూల మొక్కలను నాటారు. ఉదయం, సాయంత్రం నడిచేందుకు వీలుగా కేంద్రం ఆవరణను పార్క్‌లాగా తీర్చిదిద్దారు. భవనం గోడలపై రంగు రంగుల చిత్రాలను వేయించారు. ఇందులో మహాత్మాగాంధీ చిత్రం ఆకట్టుకుంటుంది. మరో వైపు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రత్యేక వైద్యుడు, వృద్ధుల సంరక్షకుడుని నియమించారు.

**వృద్ధులు ఉల్లాసంగా గడిపేందుకు :**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

వృద్ధులు జీవత చరమాంకంలో ఉల్లాసంగా గడిపేందుకు ఈ సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేశాం. మంత్రి కెటిఆర్ మార్గదర్శనం మేరకు ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దామని మంగళవారం ఈ సంరక్షణ కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

# కొలిక్కి వస్తున్న కొండగట్టు ఆలయంలో చోరీ కేసు

మొదటి పేజీ తరువాయి...

**- కర్ణాటకలో పోలీసులకు చిక్కిన ముఠా..!**

**- వెండి ఆభరణాలతో కీలక ఆధారాలు లభ్యం..?**

**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపిన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన చోరీ ఘటనపై ఆగంతకులను పట్టుకునేందుకు జగిత్యాల జిల్లా పోలీసులు చేపట్టిన గాలింపు కొలిక్కి రానుంది. ఆలయంలో గురువారం అర్ధరాత్రి దుండగులు ముగ్గురు గర్భగుడిలో చొరబడి శ్రీ స్వామివారికి చెందిన 15 కిలోల వెండి ఆభరణాలను దోచుకెళ్ళిన సంఘటనలతో పోలీస్ యంత్రాంగం హుటాహుటిన విచారణను వేగవంతం చేసింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ భాస్కర్, డీఎస్పి ప్రకాష్ నేతృత్వంలో ముఠాను పట్టుకునేందుకు సిసి ఫూటేజీ, ఫింగర్ ప్రింట్స్, సెల్ ద్రం డాటా ఆధారంగా పోలీసుల ఆధ్వర్యంలో 12 బృందాలు దుండగుల కోసం వేట ప్రారంభించింది. ఈ మేరకు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, గుల్బర్గా ప్రాంతాలలో దోపిడికి పాల్పడిన ముఠాలోని ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లా పోలీసులు జరిగిన సంఘటనపై వేగవంతంగా బృందాలుగా విడిపోయి కేసు పురోగతికై తీవ్రంగా కృషి చేస్తున్నారు. అయితే దోపిడికి పాల్పడిన ముగ్గురుతో పాటు మరికొందరి ప్రమేయం కూడా ఉంటుందన్న కోణంలో విచారణ లోతుగా జరుగుతున్నట్లు తెలిసింది. అర్ధరాత్రి ఆలయంలో చోరికి పాల్పడ్డ సంఘటనలో ముగ్గురు మాత్రమే సిసి ఫుటేజీల్లో నిక్షిప్తం కాగా మిగతా సమాచారం కూడా వెల్లడించలేదు. అయితే ఈ కేసుకు సంబంధించి పూర్తిస్థాయిలో సమాచారంతో పాటు దోపిడి దొంగలను పట్టుకునేందుకు గాను పోలీసులు బహుముఖ వ్యూహాన్ని పన్ని ఎప్పటికప్పుడు విచారణ చేపడుతున్నారు. కాగా దోపిడి ముఠాలోని వ్యక్తి పోలీసులకు దొరికిపోవడం వల్లకేసు కొలిక్కి రానున్నట్లు సమాచారం. సదరు ముఠా సభ్యులు వారిపై ఉన్న కేసులు, ఇతర రాష్ట్రాలతోఉన్న సంబంధాలతో పాటుగా వీరందరూ కొండగట్టులో జరిపిన రెక్కి అంశాలతో పాటుగా మరెన్నో ఆసక్తికరమైన విషయాలు ఈ కేసులో బయటపడుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలోనే ప్రధాన దేవాలయాల్లో ఒకటైన కొండగట్టు అంజన్న ఆలయంలో జరిగిన ఈ ఘటన పోలీస్ యంత్రాంగానికి సవాల్‌గా మారింది. సిఎం వచ్చిన వారంలోపే ఈ చోరీ జరగడం కూడా ప్రధానంగా చర్చ జరుగుతోంది. కాగా కొండగట్టు ఆలయ భద్రతపై దేవాలయ అధికారులు పూర్తి నిర్లక్ష్యంగా ఉండడం వల్లనే దుండగులు తమ పనిని సునాయాసనంగా జరిపించాలన్నా వాదన కూడా వస్తుంది. అంతేకాకుండా సిఎం పర్యటన తర్వాత పోలీస్ యంత్రాంగం కూడా పెద్దగా దృష్టి సారించకపోవడం కూడా పలు విమర్శలకు దారితీస్తున్నాయి. అయితే ఈ సంఘటనలో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని, సుమారు 60 శాతం పైగానే దొంగిలించిన వెండి ఆభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఇంకా ఈ కేసుల్లో లోతుగా విచారణ జరుగుతున్నందున ఒకటి రెండు రోజుల్లోనే ఈ కేసు కొలిక్కి వచ్చి పూర్తి ఆధారాలతో పోలీసులు వెల్లడిస్తారని తెలిసింది. కాగా ఇదే కేసులో ఆలయ అధికారులను కూడా పోలీసులు సోమవారం విచారించినట్లు తెలిసింది.

## కింగ్ ఫిషర్ విక్రయించడం లేదని ప్రజావాణిలో దరఖాస్తు

మొదటి పేజీ తరువాయి...

అన్ని ముఖ్య పట్టణాలతో పాటు చివరికి బెల్ట్ షాపుల్లో కూడా లభ్యమవుతున్న కింగ్ ఫిషర్ బీరును జిల్లా కేంద్రంలో విక్రయించడం లేదని గతంలోనూ కూడా ఫిర్యాదులు చేసిన విషయం అందరికి తెలిసిందే. ఆ ధరఖాస్తు సంబంధించి డిపార్ట్మెంట్ అధికారులు చేపట్టిన చర్యలు ఏమి లేకపోగా, చేసిన ఫిర్యాదు మాత్రం నెట్టింటా రకరకాలుగా వైరల్ అయ్యింది. ఈ క్రమంలోనే జగిత్యాలకు చెందిన బీరం రాజేష్ అనే వ్యక్తి కింగ్ ఫిషర్ బీర్ విక్రయించడం లేదని కలెక్టర్‌కు ధరఖాస్తు చేశారు. ఇదిలా ఉంటే కింగ్ ఫిషర్ బీరు విక్రయాలకు విపరీతమైన డిమాండ్, క్రేజీ ఉన్న అసలు లిక్కర్ వ్యాపారులు ఎందుకు కింగ్ ఫిషర్ బీర్ తెప్పించడం లేదో తెలియాల్సి ఉంది.

## కష్టాల్లో జూనియర్ కార్యదర్శులు

మొదటి పేజీ తరువాయి...

అయితే సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో 2018పంచాయితీరాజ్ చట్టంను సమూల మార్పులు చేసి కొత్త చట్టంను రూపకల్పన చేసిన ప్రవేశపెటిన సీఎం కేసీఆర్ జూనియర్ కార్యదర్శులు నియామకాలు చేపట్టారు. ఈక్రమంలో ఇందులో 3సంవత్సరాల ప్రొబేషనర్ సర్వీస్ కాలంతో పాటు రూ.15వేలకే పని చేయాలని నిబంధలు పొందుపర్చారు. అయితే ఈ నిబంధనలు ఏ ప్రభుత్వ ఉద్యోగి నియామకాల్లో లేదు. అయితే ఉమ్మడి రాష్ట్రంలో నిరుద్యోగులు కాలం వెళ్లదీసిన లక్షల్లోని నిరుద్యోగులు కొట్లాడి తెచుకున్న తెలంగాణ, అందులో కేసీఆర్ కలలుకన్న బంగారు తెలంగాణలో ఉన్నతచదువులు చదివి నిరుద్యోగులుగా ఉండకుడదని నిర్ణయించుకున్నారు. ఈక్రమంలో కేసీఆర్ చేపట్టిన జూనియర్ కార్యదర్శుల పోస్టులను సాధించి బంగారు కలలను వజ్రాలుగా మార్చాలని జూనియర్ కార్యదర్శులుగా చాలీచాలని వేతనాలతో 12ఏప్రిల్ 2019నుంచి కొనసాగుతున్నారు.

**ప్రతి పనిలో కార్యదర్శి కీలకం:** ప్రతి పనిలో గ్రామంలోని కార్యదర్శే కీలకం కావడంతో పాటు ప్రతి ప్రభుత్వ పథకం అమలు చేయడంలో కీలకంగా మారుతున్నారు. గ్రామ పంచాయితీలో వివిధ కార్యక్రమాల నిర్వహణ, వార్డు సభ్యుల, ఎంపీటీసీ, సర్పంచ్ మధ్య సంధాన కర్తగా జూనియర్ కార్యదర్శులు (జేపీఎస్)గా కొనసాగుతున్నారు. గ్రామసభల నిర్వహణ అమలు చేయడంలోనూ వారే ప్రథమం. ప్రభుత్వ పథకాలు ప్రచారంలో వాటి అమల చేయడంలో వారే ముఖ్యం. అదే విధంగా ప్రజల నుంచి పింఛన్ దరఖాస్తుల సేకరణ వాటి పరిశీలనలు, జనన, మరణ దరఖాస్తుల సేకరణ తదితర దరఖస్తుల సేకరించి విచారణలు సైతం వారిదే ప్రథమ బాధ్యత.

**కొత్త చట్టంతో తంటాలు...** గతంలో ప్రభుత్వం పంచాయితీరాజ్‌చట్టంలో సమూల మార్పులు చేసి కొత్త చట్టంను 2018లో రూపకల్పన చేశారు. ఈ చట్టం వల్ల జూనియర్ కార్యదర్శులు రూ.15వేల వేతనం మాత్రమే పెరిగింది. మిగిలినవన్నీ కార్యదర్శులకు తీవ్రనష్టం చేసేలాగే ఉన్నాయని. దీనిపై అప్పట్లోనే వివిధ రాజకీయ నాయకులు ఆందోళనలు సైతం చేశారు. మరికొన్ని చూస్తే హరితహారంలో గ్రామంకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటించడంతో పాటు నాటిన మొక్కల్లో 85శాతం మొక్కలు బతికేలా చూడాల్సిన బాధ్యతను జూనియర్ కార్యదర్శులకు అప్పజెప్పారు. లక్ష్యసాధనలో విఫలమైతే వారి ఉద్యోగం పర్మినెంట్ కాదని కొత్త చట్టంలో వివరించారు. అంతే కాకుండా అన్ని శాఖల అధికారులకు పంచాయితీ కార్యదర్శులు జవాబువారి తనంతో ఉండాలని పొందుపరిచారు. దీంతోపాటు పంచాయితీ కార్యయలంలో ఏది జరిగిన కార్యదర్శే బాధ్యత వహించాలని స్పష్టం చేసింది కొత్తం చట్టంలో ప్రభుత్వం. ఈక్రమంలో ఉద్యోగ విధుల్లో తీవ్ర స్థాయిలో ఒత్తిడి, పనిభారం, బాధ్యతల నిర్వహణలో అనేక ఇబ్బందులు దీంతో అప్పుడు కొందరు జూనియర్ కార్యదర్శులు అనేక తంటాలు పడ్డారు. కొందరైతే రాజీనామాలు చేసి స్వయంగా ఉద్యోగం నుంచి తప్పుకున్నారు.

**జనవరి వేతనం నేటికి అందలేదు...** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెడుతున్నారు. అయితే ఈ ప్రజా పథకాలను అమలు చేయడంలో ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో ప్రతి పథకం విజయవంతం అవడంలో జిల్లాలోని జూనియర్ కార్యదర్శులు కీలకం పనిచేస్తున్నారు. దీంతోనే ప్రజల్లో ప్రభుత్వంకు మంచి గుర్తింపు ఇలాంటి క్రమంలో పెద్దపల్లి జిల్లాలో 14మండలాలు ఉండగా అందులో 267పంచాయితీ కార్యలయాలున్నాయి. ఈకార్యలయాల్లో సుమారుగా 196జూనియర్ కార్యదర్శులుగా (జేపీఎస్), ఇందులో రామగిరి మండలంలోని 13మంది జూనియర్ కార్యదర్శులుగా కొనసాగుతున్నారు. అయితే వీరికి నెలవారి వేతనాలు ప్రతి నెల 20తేది వచ్చిన అందకపోవడంతో తీవ్రకష్టాల్లో అప్పులు చేస్తూ కొనసాగుతున్నారు. గమన హర్హమేటంటే ఫిబ్రవరి ముగుస్తున్న జనవరి నెల వేతనం అందకపోవడంతో వారు కష్టాల్లో కొనసాగుతున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మిగులు నిధులతో ఏర్పాడిన బంగారు తెలంగాణ రాష్ట్రం ఎటుగా పోతోందోనని రాజకీయ నాయకులు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో పాల్గొన్న నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**తమ సమస్యలు పరిష్కారించాలి..ముస్యాల గ్రామ సెక్రటరీ పర్శురాం గౌడ్**

తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ కార్యదర్శులుగా (జేపీఎస్) ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలతో నిరంతరంగా ప్రజల సమస్యల పరిష్కార దశగా పనిచేయడం జరుగుతుంది. తాము విధుల నిర్వహణ అంకితభావంతో నిర్వహిస్తున్నాం, తమకు అనేక సమస్యలున్నాయి. పలుమార్లు విధులు నిర్వహిస్తూనే విన్నపాలు ఇవ్వడం జరుగుతుంది. తమకు నిర్ణయించి ప్రొబేషనర్ సర్వీస్ కాలంను పూర్తి చేయడం జరిగింది. అయితే మళ్ళీ సంవత్సరం ప్రొబేషనర్ సర్వీస్ కాలంను పెంచడం బాధకరం వెంటనే ఈ నిర్ణయంపై పునఃపరిశీలించి గడిచిన కాలంను సర్వీస్‌కాలంగా గుర్తించి తమను పర్మినెంట్ చేయాలి, అదే విధంగా తాము కోల్పోతున్న వివిధ ఉద్యోగ రక్షణ హక్కులు కలించాలి....రామగిరి మండలంలోని ముస్యాల గ్రామా సెక్రటరీ పర్శురాం గౌడ్.

**ప్రతి నెల రికార్డులు పంపిస్తున్నాం..పెద్దపల్లి డిపిఒ చంద్రమౌళి.**


ప్రతి నెల పెద్దపల్లి జిల్లాల్లోని కార్యదర్శుల నెలవారి రికార్డులను నెల చివరిగా ప్రభుత్వంకు పంపించడం జరుగుతుంది. వారి వేతనాలు రాష్ట్ర ఫైనాన్స్ శాఖ నుంచి వారివారి ఖాతాల్లో నేరుగా జమ కావడం జరుగుద్ది. తమ చేతుల్లో వేతనాల జమ ఉండదు.

# అక్రమంగా నిల్వ ఉంచిన గంజాయిని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

**- 850 గ్రాముల గంజాయి స్వాధీనం**

**- ఎక్సైజ్ సిఐ గురువయ్య**

మంథని - ప్రభాతవార్త



మండంలోని మల్లేపల్లి గ్రామంలో గువ్వల వెంకటి అనే వ్యక్తి వద్ద అక్రమంగా గంజాయి నిల్వ ఉందనే సమాచారంతో సోమవారం మంథని ఎక్సైజ్ సిఐ గురువయ్య ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది దాడులు నిర్వహించి 850 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ గురువయ్య మాట్లాడుతూ మల్లేపల్లి గ్రామానికి చెందిన గువ్వల వెంకటి అనే వ్యక్తి అక్రమంగా గంజాయిని రవాణా చేయటంతో పాటు విక్రయిస్తున్నారనే సమాచారంతో తమ సిబ్బందితో పాటు రెవెన్యూ అదికారి బండి ప్రకాశ్‌తో పాటు సంఘటన స్థలానికి వెళ్లి తమ సిబ్బంది తనిఖీ చేయగా గువ్వల వెంకటి ఇంట్లో 850 గ్రాముల గంజాయి లబించిందని ఆయన తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితున్ని కోర్టులో హాజరుపర్చినట్లు ఆయన తెలిపారు. కాగా గంజాయి సమాచారం తెలుసుకున్న ఎక్సైజ్ ఎస్సై సాయిరాం, శ్యాం, శ్రీనివాస్, సతీష్‌లను ఆయన అభినందించారు.

మంథని పట్టణ వాకర్స్ అసోషియేషన్ అధ్యక్షునిగా మోత్కూరి శ్రీనివాస్‌ను ఆది వారం వాకర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకునా న్నరు. ప్రభుత్వ



జూనియర్ కళాశాల మైదానంలో వాకర్ స ఆధ్వర్యంలో నిర్వ హించిన ఈ ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా తాటి సమ్మయ్య గౌడ్, ఉపాధ్య క్షులుగా ఇసంపల్లి కొమురయ్య, సహాయ కార్యదర్శిగా కమ్మగోని రవికుమార్‌గౌడ్, కోశాది .కారిగా కొమురవెల్లి రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బత్తుల దేవేందర్ (38) అనే వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... కొత్తపల్లి గ్రామానికి చెందిన బత్తుల దేవేందర్ పట్టణంలో సెంట్రింగ్ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం ఇంటి నుండి బయటికి వెళ్ళి రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఎంత వెతికినా ఆచూకి లభించలేదు. సోమవారం ఉదయం కొత్తపల్లి వాసులు మృతుడికి గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని మృతున్ని గుర్తుపట్టి కన్నీరు మున్నీరుగా విలపించారు. మృతుడు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని, ఆ కారణంగానే మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటాడని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రితి మరణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త




మెడికో విద్యార్థి ప్రితి మరణంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరుపాలని జేఎసి నాయకులు అంగురి రంజిత్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చైరస్తాలో జెఎసి నాయకులు మాట్లాడుతూ ప్రితి ముమ్మాటికి రాగింగ్ వేదింపులను సంబందించిన అధికారులు, ప్రిన్సిపల్ ఫిర్యాదులు చేసిన నిరక్ష్యంతో ప్రాణాలు పోయాయిని అన్నారు. ప్రితీ ఎలా మరణించిందో తెలియాలంటే కచ్చితంగా పూర్తి స్థాయిలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ర్యాగింగ్ చట్టాలపై కళాశాలలో విద్యా సంస్థలలో విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రీతి హత్యకు కారణమైన సైఫ్, హెచ్ఒడి, ప్రిన్సిపల్ సస్పెండ్ చేసి ఎ2ఎ3గా కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఎసి నాయకులు పాల్గొన్నారు.

## ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలి

పాలకుర్తి, ప్రభాతవార్త.

వరంగల్ ఎంజిఎం వైద్య విద్యార్థిని దరావత్ ప్రీతి ఆత్మహత్యకు కారకులైన వారిని శిక్షించాలని, ఈ విషయంలో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు రేణికుంట్ల దత్తమూర్తి, కూరపాకి ప్రకాష్ రావు, ఎ.రాజమౌళి, ఈ.జ్యోతి, శ్రీధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ర్యాగింగ్ పేరిట అనేక ఇబ్బందులకు గురి చేసి ఆమె ఆత్మహత్యకు ప్రేరేపించిన దుర్మార్గులకు తగిన శిక్ష వేయాలని, నిర్భయ చట్టం, ఫొక్సో చట్టం, షీ టీమ్స్ వంటి చట్టాలు ఉన్నప్పటికీ రక్షణ లేకుండా పోతుందని డిటిఎఫ్ ఆరోపించింది. భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలను తీసుకు రావాలని డిటిఎఫ్ పాలకుర్తి మండల శాఖ తరుపున వారు డిమాండ్ చేశారు.

## విద్యార్థినుల మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

**- పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్**

ముత్తారం, ప్రభాతవార్త.



వేధింపులకు బలైన వైద్య విద్యార్థిని ప్రీతి, ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు రత్నం రమేష్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నిమ్స్‌లో ఐదు రోజులు మృత్యువుతో పోరాడి ప్రీతి తుదిశ్వాస విడటం బాధాకరమని, ఆమెను ర్యాగింగ్‌తో వేధింపులకు గురిచేసిన సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రేమ పేరుతో ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత ఆత్మహత్యకు కారకుడైన నిందితున్ని కూడా కఠినంగా శిక్షించాలని అన్నారు. ఈ సంఘటనపై సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ప్రీతి, రక్షిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా నష్టపరిహారం అందించాలని అన్నారు.

## శ్రీ చైతన్యలో ఫ్లాష్ మాబ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండలంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ విభాగం వారు నిర్వహించబోతున్న శోభ 2కె - 23 నేషనల్ లెవల్ టెక్నికల్ ఫెస్ట్ సందర్భాన్ని పురస్కరించుకుని మెకానికల్ ఇంజనీరింగ్ చదువుతున్న 150 మంది విద్యార్థులు సోమవారం ఇంజనీరింగ్ కళాశాల ఆట స్థలంలో దిగ్విజయంగా నిర్వహించారు. ఇట్టి ఫ్లాష్ మాబ్ లో విద్యార్థులు చేసిన వివిధ రకాల నృత్యాలు చాలా ఆకర్షనీయంగా ఉండి ప్రేక్షకులకు ఆకట్టుకునే విధంగా ఉన్నాయి. ఈ ఫ్లాష్ మాబ్ లో విద్యార్థులందరూ ఆనందంతో ఎంతో ఉత్సాహంతో కేకలు వేస్తూ తిలకించారు. ఇట్టి సందర్భంగా శ్రీ చైతన్య విద్యార్థుల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు చదువుతో పాటు ఇతర కో కరిక్యూలర్ ఆక్టివిటిస్‌లో పాల్గొనుట వలన నృత్యాల నైపుణ్యాలే కాకుండా శారీరక శ్రమ, మానసిక ఉల్లాహాన్ని కలగజేస్తాయని తెలిపారు. అటు తర్వాత శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువుతో పాటు తీరిక సమయంలో ఆటపాటలతో పాల్గొనడం వలన వివిధ రకాలైన నైపుణ్యాలు కలిగి ఉందురని, ఫ్లాష్ మాబ్ నృత్యాలు ఉండాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నాలజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. ప్రసాద్ రాజు, శ్రీ చైతన్య ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామ నర్సింహా రెడ్డి, పాలనాధికారి పారువెల్ల రామారావు, మీడియా ఇంచార్జీ గౌంటి రమేష్, తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ ఫ్లాష్ మాబ్ ను వివిధ డిపార్ట్‌మెంట్లు విభాగాధిపతులు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు తిలకించారు.

# నేరాలు-దారుణాలు

## నట్టల నివారణ మందుల పంపిణీ

రామగిరి,ఫిబ్రవరి27,ప్రభాతవార్త



పశుయజమానులు నట్టల నివారణ మందులను వినియోగించుకోవాలని కమాన్‌పూర్ ఏఎంసీ చైర్మెన్ దాసరి రాజలింగు అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే మండలంలోని సుందిళ్ళ గ్రామంలో సోమవారం నట్టల నివారణ మందులను పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో మండల పశు వైద్యాధికారి దుర్గా ప్రసాద్ పంపిణీ చేప్పట్టారు. కాగా ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎకమాన్‌పూర్ ఏఎంసీ చైర్మెన్ దాసరి రాజలింగు మందుల పంపిణీని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏఎంసీ చైర్మెన్, పశు వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలో 28వ తేది వరకు ఉచితంగా నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశంను పశు పెంపక యజమానులు నట్టల నివారణ మందుల పంపిణీ సమయంలో వినియోగించుకొని పశువులను ఆరోగ్యంగా కాపాడుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల పశు వైద్యాశాఖ సీనియర్ అసింస్టెంట్ నారాయణ, మల్లికార్జున్, పలువురు పశుయజమానుల్లు మల్లయ్య, పోషం, లింగయ్య, సమ్మయ్య భూమయ్య, తదితరులున్నారు.

## ర్యాగింగ్ భూతాన్ని అరికట్టాలి

**మెడికల్ కళాశాలల బంద్ విజయవంతం: ఏబివిపి**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థి ప్రీతికి న్యాయం చేయాలని, సైకో సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ కళాశాల బంద్‌కు ఏబివిపి పిలుపు నివ్వడంలో భాగంగా సోమవారం జగిత్యాలలో మెడికల్ కళాశాలను బంద్ నిర్వహించిన ఏబివిపి నాయకులు. ఈ సందర్భంగా ఏబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ రాపాక సాయి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థులకు రక్షణ లేకుండా పోయిందని ర్యాగింగ్ భూతం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని ఆయన ఆరోపించారు. ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాలని అదేవిధంగా సైకో సైఫ్‌ను కఠినంగా శిక్షించి పది సంవత్సరాల పాటు చదువుల నుండి బహిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ర్యాగింగ్ భూతాన్ని అరికట్టకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విస్తారక్ నల్ల నవీన్‌కుమార్, నగర కార్యదర్శి మనవాడ నందు, జోనల్ ఇంచార్జీ గుగ్గిల్ల అంజి, వినయ్, సాయికిరణ్, నిఖిల్ రఘు, రాజు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF THE HON'BLE III (3rd) ADDL. DIISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT : LB NAGAR

M.V.O.P. NO. 863 of 2017

Between:

**PANDLIMADUGU RAMESH @ RAMESH GOUD ...PETITIONER**

AND

**MD. MOULANA AND 2 OTHERS ...RESPONDENTS**

To

**D1.Md. MOULANA** S/o Hyder Saheb aged: Major, Driver of crime Vehicle, R/o H.NO. 5-4-172, Malkapur Village, Ramagundam Mandal, Karimnagar District.

Sir,

WHEREAS the above named Petitioner has instituted a Claim Petition against you for compensation under section 166 of the M.V Act, 1988 and Rules 475/1B of A.P.M.V Rules, 1989 and the summons sent to you through court are returned unserved. Therefore, please take notice that the above Case stands posted to **15.03.2023** for your appearance. If, you fail to appear at 10.30 a.m., **on 15.03.2023** either in person or through Advocate, the matter will be decided in your absence Ex-Parte.

(BY ORDER OF THE COURT)

**M/s. B. SHIVA KUMAR GOUD**
**A. GIRISH KUMAR**
**M. SHIVA KUMAR**
**ADVOCATES**

Office: H NO.16-11-719, Gadiannaram, Dilsuknagar, Hyderabad. **Cell: 98484 78880**

# దుబాయ్ పద్మశాలి అసోసియేట్ వేడుకల్లో బొద్దుల

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

దుబాయ్‌లోని పద్మశాలి అసోసియేషన్ క్రౌన్‌ప్లాజాలో గ్లోబల్ పద్మశాలి ఆధ్వర్యంలో జరుగుతున్న వేడుకలకు తెలంగాణ రాష్ట్ర కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జూలపల్లి జడ్పీటీసీ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్ రమణ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, టెక్స్‌టైల్ అండ్ పవర్లూమ్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్‌కుమార్ మరియు వివిధ దేశాల నుంచి హాజరైన పద్మశాలి ప్రతినిధులతో కలిసి గ్లోబల్ పద్మశాలి అసోసియేషన్ ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన ముఖ్యమైన అంశాలను మీడియా ప్రతినిధులతో పంచుకున్నారు. ఇందులో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సమావేశానికి ప్రపంచ నలుమూలల నుండి వివిధ రంగాల్లో నిపుణులైన పద్మశాలి ప్రముఖులు




పాల్గొన్నారని, ఈసమావేశంలో పద్మశాలి సమాజం ఎదుర్కొంటున్న రాజకీయ, ఆర్థిక అంశాలపై చర్చలు చేశామని, దానితో పాటు వివిధ అంశాలపై భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పద్మశాలీలను ఏకతాటిపై తీసుకురావడం ఈసదస్సు ముఖ్యఉద్దేశమన్నారు. గతంలో పద్మశాలి సమాజం నుండి వివిధ రాష్ట్రాల్లోని చట్ట సభల్లో మరియు భారత పార్లమెంట్‌లో ప్రతి నిధులు ఉండే వారని ప్రస్తుత కాలంలో తిరోగమన దిశలోకి పద్మశాలి సమాజం నెట్టి వేయబడడానికి గల కారణాలు ఇట్టి పరిస్థితిని ఎలా అధిగమించాలో ఈసదస్సులో కూలంకుషంగా చర్చించి నట్లు చెప్పారు. అంతే కాకుండా చేనేతను దెబ్బతీసే విధంగా పవర్లూమ్ పరిశ్రమ చేనేత ఉత్పత్తులను తమ టెక్నాలజీ ద్వారా ఉత్పత్తి చేసి చేనేత పరిశ్రమను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న తీరును మరియు చేనేతపై జిఎస్టి విధించి చేతి వృత్తులను అతలాకుతం చేస్తున్న జీఎస్టీ విధానంపై చర్చించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల స్వామి, పాండురంగయ్య, గడ్డం జనార్థన్, మరియు వివిధ దేశాల నుండి వచ్చినటువంటి పద్మశాలి ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణలో దారుణంగా రోడ్ల పరిస్థితి

**- బిజెపి రాష్ట్ర నాయకులు సొమారపు లావణ్య అరుణ్‌కుమార్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తెలంగాణలో రోడ్ల పరిస్థితి దారుణంగా తయారయ్యిందని బిజెపి రాష్ట్ర నాయకులు సొమారపు లావణ్య అరుణ్‌కుమార్ అన్నారు. ప్రజా గోస-బిజెపి భరోసాలో భాగంగా 5వ ఇంక్లయిన్ మండలం విఠల్‌నగర్ శక్తి కేంద్రం అధ్యక్షులు కర్రావుల డేవిడ్ ఆధ్వర్యంలో 184, 185, 186 పోలింగ్ బూత్‌లకు సంబంధించి సోమవారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణం అయిన జాతీయ రహదారులు తప్ప మిగతా రోడ్లన్ని అధ్వాన్నంగా తయారయ్యాయని, అవి ఏమాత్రం మరమ్మత్తులకు నోచుకోవడం లేదని అన్నారు. బంగారు తెలంగాణ ఏమో గానీ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ మాయ మాటలు చెప్పేందుకు వచ్చే బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గాండ్ల ధర్మపురి, కొమ్ము శ్రీనివాస్, ఐత పవన్, వేల్పులశ్రీనివాస్, రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని రాయికల్ రోడ్ మాదాపూర్ కాలనీలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం స్థాపితదేవత పూజ, ధాన్యాధివాస హవనం, మూలమంత్రం హవనం, స్నపనం, హారతి, పలాధివాసం, పుష్పాదివాసం, మంత్రపుష్పం, అవధారయలు, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ హవనంలో గౌడ సంఘం అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య-అనీల్, గౌడ యువజన సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆదిపల్లి మహేష్, పోతుగంటి రామకృష్ణ, పోతుగంటి శ్రీనివాస్‌గౌడ్‌లతోపాటూ పలువురు జంటలు పాల్గొని యాగం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మద్దుల గంగాధర్‌గౌడ్, బురుగు లక్ష్మీరాజం, మరిపెల్లి రవిగౌడ్, యాగండ్ల శ్రీనివాస్‌గౌడ్, గొడ్డంల్ల లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సిఎల్‌లో మాజీ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆర్ఎఫ్‌సిఎల్‌లో మాజీ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని ఐఎఫ్‌టియు నాయకులు తోకల రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఆర్ఎఫ్‌సిఎల్ హెచ్ఆర్ మెనేజర్‌కు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్ఎఫ్‌సిఎల్‌లో మొదటగా మాజీ కాంట్రాక్టు కార్మికులకు ప్రాధాన్యత ఇచ్చి గేట్ పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే వారి కుటుంబాలతో సహా గేట్ ముందు ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇనుగాల రాజేశ్వర్, మెతుకు వెంకటేశం తదితరులున్నారు.

## వెంకటాపూర్‌లో ఉచిత వైద్యపరీక్షలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని ప్యూర్ హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడ్ కవర్ హాస్పిటల్ వారు మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిధిగా హాజరైనా ఎంపీపీ తోట నారాయణ మాట్లాడుతూ గ్రామంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శారదలింగారెడ్డి, కార్యదర్శి నరేష్, ప్యూర్ హార్ట్ ఫౌండేషన్ సభ్యులు, వైద్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## నూతన జిల్లా విద్యాధికారికి టిఎస్‌యుటిఎఫ్ పక్షాన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

సిరిసిల్ల, ప్రభాతవార్త :

నూతన విద్యాధికారిగా బదిలీపై జిల్లాకు వచ్చిన రమేష్ కుమార్‌కి టిఎస్‌యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లాశాఖ పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్‌రావు, కోశాధికారి పరకాల రవీందర్, ఆడిట్ కమిటీ కన్వీనర్ వంగ మల్లేశం, జిల్లా కార్యదర్శి శివకుమార్, కోత్వాల్ ప్రవీణ్, తిరుపతి యాదవ్, పొలాస మల్లేశం, పాముల స్వామి, మధుసూదన్, శంకర్‌లు పాల్గొన్నారు.






## సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నందగిరి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుపనులను సోమవారం వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, సర్పంచ్ గాజుల రాకేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందగిరి సింగల్‌విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోపు ఆశోక్ రెడ్డి, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, మారంపెల్లి లచ్చయ్య తదితరులు ఉన్నారు.

## సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని నందగిరి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుపనులను సోమవారం వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, సర్పంచ్ గాజుల రాకేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందగిరి సింగల్‌విండో చైర్మన్ కర్ర భాస్కర్ రెడ్డి, ఉప సర్పంచ్ గోపు ఆశోక్ రెడ్డి, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, నాయకులు వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి, మారంపెల్లి లచ్చయ్య తదితరులు ఉన్నారు.

## శివపార్వతుల కళ్యాణం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:



మండలంలోని కల్లూర్ గ్రామ శివారు గల శివాలయంలో శివపార్వతుల కళ్యాణం సోమవారం వైభ వంగా నిర్వహించారు. శివ పార్వతులకు ఉదయం నుండి అభిషేకం, హోమం, పలు కార్య క్రమాలు నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభంగా జరుపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ,సర్పంచ్ వన తడుపుల అంజయ్య,ఉపసర్పంచ్ సంకే రాకేష్,ఎంపీటీసీ లతరమేష్, అలయ కమిటి సభ్యులు దేవేంధర్,రమేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## స్త్రీ నిధి రుణాలు వసూలు చేయాలి

జగిత్యాల,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ పరిధిలో బకాయి ఉన్న స్త్రీనిధి రుణాలు మార్చి నెల 15వ తేదిలోగా పూర్తిగా వసూలు చేయాలని స్త్రీనిధి రీజనల్ మేనేజర్ దామాల ఆనందరావు కోరారు. జగిత్యాల మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఆర్పిల రివ్యూ సమావేశానికి ఆయన హాజరై పట్టణ పరిధిలో మొండి బకాయి అనేది లేకుండా చూడాలని స్త్రీనిధి రుణాల వసూలు చేయాలని అలాగే అర్హులైన సభ్యులకు సువిధ లోన్లు మంజూరు చేయాలని,సోలార్ యూనిట్లు ఆసక్తి గల అభ్యర్థులకు సోలార్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బోనగిరి నరేష్,మెప్మా ఏవో డి.శ్రీనివాస్‌గౌడ్,డిఎంసి సునీత,టిఎంసి రజిత,స్త్రీనిధి మేనేజర్ మారుతి, సివోలు, నాగరాణి, శరణ్య,రాధ, ఆర్పీలు పాల్గొన్నారు.

## దుబ్బరాజన్నను దర్శించుకున్న జెడ్పి చైర్‌పర్సన్ దంపతులు

సారంగాపూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ దుబ్బరాజేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం స్వామి వారికి రుద్రాభిషేకం సందర్భంగా స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు,అనంతరం అభిషేకం నిర్వహించిన జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.వెంట ఎంపిపి కొల జమునశ్రీనివాస్,మండల రైతు బంధు సమితి కన్వీనర్ శ్రీనివాస్,ఆలయ ధర్మకర్తలు,ఈవో,తదితరులు ఉన్నారు.

## మెడికో విద్యార్థి మృతిపై కఠిన చర్యలు తీసుకోవాలి: తపస్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

మెడికో విద్యార్థి ప్రీతి మృతిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపా ధ్యాయ సంఘం తపస్ నాయకులు జగిత్యాలలో విలేక రులతో మాట్లాడుతూ మెడికో విద్యార్థిని ప్రీతిని, సైఫ్ అనే మరో విద్యార్థి భరించలేనంతగా ఆమెను మానసికంగా వేధించి బెదిరింపులకు గురి చేయడంతో ఆత్మహత్యయత్నం చేసిందని,నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కళాశాలలో ర్యాగింగ్‌ను పూర్తిస్థాయిలో నిర్మూలించుటకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు అయిల్నేని నరేంధర్‌రావు,జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి దేవయ్య,బోయినపెల్లి ప్రసాదరావు,రాష్ట్ర బాధ్యులు వొడ్నాల రాజశేఖర్,వీరమల్ల వెంకటరమణారావు,గడ్డం మైపాల్‌రెడ్డి, ఎలిగేటి రాజేంద్రప్రసాద్,రొట్టె శ్రీనివాస్,గుడిసె పూర్ణచందర్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిలాల కలెక్టర్ షైక్ యాస్మీన్ భాషా, జిల్లా ఎస్పీ ఎ.భాస్కర్‌ను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు మొదటిసారి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి

పెగడపల్లి - ప్రభాతవార్త :



ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి అన్నారు. మండలంలోని రాజారాంపల్లి గ్రామంలో సోమ వారం గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కనుకయ్య అధ్వ ర్యంలో గ్రామ అనుబంధ శాఖ కార్య వర్గాలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయిని సత్తమ్మ, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, రైతుబంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, నంచర్ల సింగల్‌విండో చైర్మన్ మంత్రి వేణుగోపాల్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు కోరుకంటి రాజేశ్వర్ రావు, ఎంపిటిసీ సభ్యులు కొత్తపెల్లి రవీంధర్, పార్టీ ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, ఉపాధ్యక్షులు సాయిని రవీంధర్, ఉప సర్పంచ్ నాగుల రాజశేఖర్ గౌడ్, నాయకులు గోలి సురేందర్ రెడ్డి, బొమ్మెన స్వామి, రాజు అంజనేయులు, నగావత్ తిరుపతి నాయక్, నలువాల లక్ష్మణ్, సొల్లేటి సంతోష్, ఇటిక్యాల కిరణ్, మల్లారెడ్డి, మ్యాకల సుధాకర్, ఇంద్రజ, రమేష్ నాయక్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల అభివృద్ధి కెసిఆర్‌తోనే సాధ్యం

### రైతు భీమాతో రైతులకు భరోసా
### పల్లె దవాఖానాలతో నిరుపేదలకు అందుబాటులో వైద్యం
### చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

కొడిమ్యాల,ప్రభాతవార్త :



పల్లెల అభివృద్ధి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్‌తోనే సాధ్యమని పల్లె దవాఖానాలు నిరుపేదలకు అందుబాటులో వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.కొండాపూర్ గ్రామంలో సోమవారం ఆయన భూమి పూజ నిర్వహించారు.ఆయన మాట్లాడుతూ కొండపూర్ గ్రామానికి ఇప్పటివరకు రూ.2 కోట్లతో గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేస్తున్నామని ఇంతవరకు గత ఎమ్మెల్యేలు ఇలాంటి అభివృద్ధి పనులు చేశారా అని ప్రశ్నించారు.కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామంలో రూ.1 కోటి వ్యయంతో అభివృద్ధి పనులు చేపిస్తున్నామని అన్నారు. రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవనం,రూ.20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,రూ.50 లక్షల నిధులతో సిసిరోడ్ పనులు,రూ.5 లక్షల నిధులతో మహిళా సంఘ భవనం,రూ.5 లక్షల నిధులతో అంబేద్కర్ సంఘం భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.అనంతరం కొండాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు రైతులు కందుల రమేష్‌రెడ్డి,నరకట్ల దేవరాజం,బైరి నర్సయ్య చనిపోగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రూ.5 లక్షల రైతుభీమా ప్రొసిడింగ్స్ పత్రాలను వారి వారి నామినీలకు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు.రైతులకు రైతు భీమాతో ఎంతో భరోసానిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రభాకర్,ఎంపిపి స్వర్ణలత,జెడ్పిటిసి ప్రశాంతి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు కృష్ణారావు,సహకార బ్యాంక్ చైర్మన్ రాజనర్సింగారావు,ఉప సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొలాపురం రమేష్,ఎంపిటిసి ఉట్కూరి మల్లారెడ్డి,టిఆర్ఎస్ అధ్యక్షుడు పులి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజ్ నాలకు శాశ్వత పరిష్కారం చూపాలి

### ప్రజావాణిలో ఫిర్యాదు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జగిత్యాల పట్టణంలోని గంజ్ నాలకు శాశ్వత పరిష్కారం చూపాలని 12వ వార్డు కౌన్సిలర్ నక్క జీవన్‌కుమార్,మాజీ కౌన్సిలర్ అల్లాల సరితరమేష్‌రావు తోపాటు అబ్దుల్ రెహమాన్,బి.సతీష్,ఎస్‌కె అంజాద్,వి.ప్రతాప్,కె.లక్ష్మణ్ తదితరులు సోమవారం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బిఎస్ లతకు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గాంధీనగర్ నిజామాబాద్ రోడ్డు (కల్వర్ట్) నుండి సలీమా గార్డెన్,కరీంనగర్ రోడ్ కొత్త బస్టాండ్,బీట్ బజార్,వాణినగర్,ఇస్లాంపూర,తులసినగర్,లింగంపేట్,పురాణిపేట్,మంచినీళ్ల బావి,తీన్‌ఖని చౌరస్తా,11వ వార్డు,12 వార్డు,గాంధీనగర్ నుండి వచ్చే మురుగు నీరు అంత కూడా కల్వర్ట్ వద్దకు చేరుకొని గంజ్ నాలలో చేరుతుందన్నారు.ఈ మురుగునీరు మురికి కాల్వ సక్రమంగా లేనందున నీరు పోలేక ప్రజలకు,ఆ ప్రాంతంలో ఉన్న వారు ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు.ముఖ్యంగా వర్షకాలంలో వర్షంనీరు,మురుగు నీరుతో ప్రతి సంవత్సరం ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడడమే కాకుండా అనారోగ్యాలకు గురి అవుతున్నట్లు తెలిపారు.గతంలో ఎమ్మెల్యే మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా కలెక్టర్‌కు,మున్సిపల్ కమిషనర్‌కు మున్సిపల్ చైర్మన్‌కు వ్రాతపూర్వకంగా అందించారు.కాని ఇప్పటివరకు ఎటువంటి చర్యలు లేవన్నారు.వార్డు ప్రజలపై దయతలచి ప్రత్యేకంగా పరిశీలించి నిధులు మంజూరు చేయించి శాశ్వత నాల నిర్మించడానికి చర్యలు చేపట్టాలని వార్డు ప్రజలు కోరారు.

## లక్ష రూపాయల రుణ మాఫీ ఏది...?

### ప్రజా గోస బిజెపి భరోసాలో శోభక్క

కొడిమ్యాల,ప్రభాతవార్త :



లక్ష రూపాయల రుణమాఫీ ఎక్కడ,మూడు ఎకరాల భూమి ఏది...? అని ప్రజా గోస బిజెపి భరోసాలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.కొడిమ్యాల గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెన్షన్,డబుల్ బెడ్ రూంలు నా హాయంలోనే జరిగినాయని,ఏ పథకం వచ్చిన ప్రజలు కట్టిన పన్నులతో ఇస్తున్నారని,నీల్లు,నిధులు,నియామకాలు ఎక్కడని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమతనరసింహారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి నాంపెల్లి రాజేశం,అంకం పద్మ,పట్టణ అధ్యక్షుడు ఎర్రోజు శ్రీనివాస్‌చారి,ఐ.రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేరళ హైస్కూల్ తనిఖీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

పట్టణంలో పదవ తరగతి ఎఫ్ఏ మార్కుల పర్యవేక్షణ బృందం సభ్యులు గెజిటెడ్ పురుషోత్తం, కొత్తసుధీర్, శశిధర్‌లు స్థానిక కేరళ హైస్కూల్‌ను తనిఖీ చేసి పదవ తరగతి విద్యార్థుల సబ్జెక్ట్‌లకు సంబంధించిన ఎఫ్ఏ, ఫేర్‌నోట్‌లను పరిశీలించారు. విద్యార్థులందరూ అన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించిన ప్రాజెక్ట్‌లను, ఇతర అంశాలను వివరణ వ్రాయడంతో పర్యవేక్షణ బృందం సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎంఏ.బారీ, ప్రిన్సిపాల్ సెలీనా బారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**

జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు జిల్లా షీం టీం, ఎహెచ్‌టియు ఆధ్వర్యంలో పట్టణంలోని సోషల్ వేల్ఫేర్ రెసిడెన్సియల్ స్కూల్‌లో విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ మేరకు మెట్‌పల్లి ఎస్సై-2 మన్మథరావు మాట్లాడుతూ పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడం కోసం, మహిళలపై జరిగే నేరాలను అదుపు చేయడానికి రాష్ట్ర పోలీస్ ఉమెన్ సెఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ శాఖ అనేక చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఇందులో ప్రత్యేకంగా లైంగిక నేరాలు, గృహ హింస, బాల్య నేరాలు, సైబర్ నేరాలు వంటి



సమస్యలకు నిర్దిష్ట పరిష్కారాలను అందించనున్నట్లు తెలిపారు. వివక్షతకు గురయ్యే మహిళలకు భరోసా కల్పించి వారికి జరిగిన అన్యాయాన్ని పరిష్కరించే విధంగా జిల్లా పోలీస్ శాఖ వెంటనే చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అటువంటి వారికి అండగా నిలిచేదే షీం టీం, ఎహెచ్‌టియు అని జిల్లాలో ఎవరైనా ఇంట్లో లేదా వివక్షత ఎదుర్కొన్నట్లయితే షి టీం బృందాలకు తెలియజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీం టీం ఎస్సై వెంకటేశ్వర్లు, ఎఎస్సై వాలీబేగ్, మహిళా కానిస్టేబుల్ సౌజన్య, ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

సంత్ సేవాలాల్ 284వ జయంతి సందర్భంగా మెట్‌పల్లిలో నిర్వహించిన ఉత్సవాలలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సోమవారం ముఖ్యఅతి అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతులతో, మహిళలతో కలిసి బంజారా సాంప్రదాయ నృత్యంతో సందడి చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఎమ్మెల్యే జరిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికి ఆరాధ్యుడని తెలిపారు. గిరిజనుల దశ-దిశను చూపి, హైందవ ధర్మం గొప్పదనం, విశిష్టతలను తెలియజేయడానికే సేవాలాల్ మహారాజ్ జన్మించారాని చరిత్రకారులు చెబుతారాని తెలిపారు. బంజరా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా ఆహింసా సిద్ధాం తానికి పూనదులు వేశారాని వెల్లడించారు. సంత్ సేవా లాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శమూర్తిగా నిలిచా రాని ప్రతి ఒక్కరు మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడు కోవాలని సూచించారు. గిరిజ నుల అభివృద్ధికి, సంస్కృతి, సాంప్ర దాయాలకు రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ పెద్ద పీట వేస్తున్నారాని తెలిపారు. సేవాలాల్ జయంతి వేడుకలను ఆధికారికంగా తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఎక్కడ జరపడం లేదంటే ఇది తెలంగాణ రాష్ట్ర గొప్పదనమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 24కోట్ల రూ.లతో అత్యంత ప్రతిష్టాత్మకంగా గిరిజనుల ఆత్మగౌరవం ప్రతిబింబించేలా




సేవాలాల్ బంజారా భవనాన్ని సిఎం కెసిఆర్ నిర్మించారాన్నారు. తెలంగాణలో అన్ని కులాలు, మతాలను సమానంగా గౌరవిస్తూ సాంప్రదాయాలు, ఆచారాలను సిఎం కెసిఆర్ కాపాడుతున్నారాన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ, మున్సిపల్ ఛైర్‌పర్సన్, మెట్‌పల్లి ఎంపిపి, మల్లాపూర్ ఎంపిపి, జడ్పిటిసి, సర్పంచ్, ఆధికారులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళాల అందజేత

**ముత్తారం, ప్రభాతవార్త.**



ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయ నిర్మాణంలో భాగంగా దాతలు విరాళాలు అంద జేశారు. ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన ఉగ్గె మొగిలి 51వేల రూపాయల విరాళం అందజేశారు. అలాగే మంథని పట్టణానికి చెందిన సిరిపురం మార్కండేయ 11,016 రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు సోమవారం వారు వేర్వేరుగా ఆలయ కమిటీ సభ్యులకు ఈ విరాళాలను అందించారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన దాతలను శాలువాలతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి అల్లం తిరుపతి, మాజీ ఎంపిటిసి బండారి సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులున్నారు.

## మార్చి4న కోరుట్లలో డా.సంజయ్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**

హైదరాబాద్ యశోద ఆసుపత్రి నుంచి 15మంది ప్రముఖ వైద్యులతో మార్చి4న కోరుట్ల పట్టణంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తనయుడు, ప్రముఖ వైద్యుడు డా.కల్వకుంట్ల సంజయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఇట్టి క్యాంప్‌లో ముఖ్యంగా వివిధ రకాల క్యాన్సర్‌కి సంబంధించిన ప్రాథమిక నిర్ధారణ పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇట్టి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇక్కడే మ్యామోగ్రఫి, ప్యాప్ స్మియర్, వాతి ఎక్స్‌రే లాంటి ఎక్కువ ఖర్చుతో కూడుకున్న అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఇక్కడే మందులు అందించనున్నట్లు తెలిపారు. కాగా ఎవరికైనా తదుపరి చికిత్స అవసరం ఉంటే వారికి హైదరాబాద్‌లో చికిత్స అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు సిహెచ్.ప్రభు 9866571880ను సంప్రదించాలని కోరారు.

## మోనోఫాజ్‌పై అవగాహన కార్యక్రమం

**ముత్తారం, ప్రభాతవార్త.**




మంథని ముత్తారం రుద్రమ మహిళా మండల సమాఖ్యలో సహాయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో యోష, అటల్ ఇంక్యుబేషన్ సెంటర్-సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బలయాలజీ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో మహిళల కోసం మోనోఫాజ్‌పై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎపిఎం పద్మ అధ్యక్షత వహిం చారు. ముఖ్య అతిథిగా సఖీ కేంద్రం పెద్దపల్లి జిల్లా సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దారవేని స్వప్న హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యూట్రిషనిస్ట్ ఎడ్ల ప్రియాంక 40 నుంచి 58 సంవత్సరాల మహిళలు శారీరకంగా పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి కావాల్సిన ఫుడ్, ఎక్సర్సైజ్ లాంటి వారి గురించి వివరించారు. అనంతరం వైద్య పరీక్షలు చేపట్టారు. మహిళలకు వినోదాన్ని కలిగించే విధంగా ఆటలు ఆడించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో 45 మంది వివోలు, సిఎలు, సిబ్బంది ఉన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎంపిపి జాజాల భీమేశ్వరి**

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు కార్యక్ర మంను ప్రజలు సద్విని యోగం చేసుకో వాలని ఎంపిపి జాజాల భీమేశ్వరి తెలిపారు. సోమవారం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంను ఎంపిపి జాజాల భీమేశ్వరి జడ్పిటిసి కంఠం భారతి, సర్పంచ్ సంగం సాగర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ మేరకు ఎంపిపి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తమ కంటి పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన మేరకు కళ్ళజోడ్లు, మందులను ఉచితంగా పొందాలన్నారు. తహసీల్దార్ మహేశ్వర్, ఎంపిడిఒ ప్రభు, ఎంపిఒ కృపాకర్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

## కొండగట్టు ఆలయంలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై చర్యలకు డిమాండ్

**మల్యాల, ప్రభాత వార్త:**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో జరిగిన దొంగతనం కు బాధ్యులైన ఆలయ అధికారులు, భద్రత సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మల్యాల మండలం విశ్వ హిందూ పరిషత్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు నాయకులు లక్ష్మినారాయణ, నాగభూషణంలు జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. ఆలయంలో జరిగిన దొంగతనం సంఘటనను పూర్తిస్థాయిలో విచారణ జరిపించి సంబంధిత అధికారులను సస్పెండ్ చేయాలని, ఆలయంలో గల వివిధ దుకాణాలలో అధిక రేట్లను నియంత్రించాలని, ఇందుకోసం దుకాణాల ముందు ధరల పట్టిక ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌కు అందజేసిన వివిధ పత్రంలో కోరారు.

## అఖిల భారత యాదవ మహాసభ నియోజకవర్గ ఇంచార్జిగా మల్లేష్‌యాదవ్

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



అఖిల భారత యాదవ మహాసభ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జిగా లక్కం మల్లేష్‌యాదవ్‌ను నియమిస్తున్నట్లు తెలుపుతూ సోమవారం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు పలుమూర్ మల్లేష్‌యాదవ్ నియమక ఉత్తర్వులను అందజేశారు. అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును జిల్లా కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు జిల్లా అధ్యక్షుడు పలుమూర్ మల్లేష్‌యాదవ్‌ను, రాష్ట్ర కార్యదర్శి భీనవేని మల్లేష్‌యాదవ్‌ని, నూతనంగా నియమకమైన నియోజకవర్గ ఇంచార్జి లక్కం మల్లేష్‌యాదవ్‌ను శాలువతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండ మల్లేష్‌యాదవ్, చౌట్‌పల్లి అంజయ్య యాదవ్, ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు రెబ్బటి రాజేందర్‌యాదవ్, భీమారం మండల అధ్యక్షుడు రెబ్బాస్ మల్లయ్యయాదవ్, మేడిపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఆదె రమేష్‌యాదవ్, తోట్ల రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సిద్దిపల్లెలో కంటి వెలుగు శిబిరం

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

మండలంలోని సిద్దిపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం నుంచి గురువారం వరకు కంటి వెలుగు వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ తాటికొండ శంకర్ తెలిపారు. సిద్దిపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని సిద్దిపల్లె, శాలపల్లె, బుర్రకాయల పల్లె గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# భవిష్య నిధి అవగాహన సదస్సు

**సిరిసిల్ల, ప్రభాతవార్త :**



సిరిసిల్ల పురపాలక సంఘంలో సోమవారం ప్రావిడెంట్ ఫండ్ అవగాహన సదస్సు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతినెలా 27వ తేదీన దేశంలోని అన్ని జిల్లా కేంద్రాలలో భవిష్య నిధి అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నారని పిఎఫ్ అకౌంట్ ఆఫీసర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు సంస్థల యాజమాన్యం కార్మికులు పెన్షన్ల యూనియన్ నాయకులు సెస్ నాయకులు పెన్షన్ల సమస్యలపై పరిష్కారం కోసం ఈ సదస్సును వినియోగించుకోవాలని, కొత్త పెరిగిన జీతాలపై అప్లై ఎలా చేసుకోవాలని అడుగుతున్నారని దానిని ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మార్చి 3వ తేదీన చివరి తేదీ అని అయ్యర్ పెన్షన్ వాళ్లు మే మూడో తేదీ వరకు సర్వీస్‌లో ఉన్న ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బిఫ్ లోన్ కోసం అప్లై చేసుకునేవారు ఆరోగ్యం, కుటుంబ అవసరాల నిమిత్తం అడ్వాన్స్‌గా కావాలనుకునే వారు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ఐదు రోజుల్లోనే భవిష్య నిధిని రిలీజ్ చేస్తామని తెలిపారు. పిఎఫ్ 10 సంవత్సరాల సభ్యత్వం కలిగి ఉండి 50 సంవత్సరాల వయస్సు పైబడిన వారికి పెన్షన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. వారి జీతం బట్టి పెన్షన్ వస్తుంది. ప్రైవేటు యాజమాన్యం సంస్థలో పనిచేసే కార్మికులు 20 మంది ఉంటే తప్పకుండా ఆ ప్రైవేటు సంస్థ యజమాని కార్మికుని జీతం నుండి 12 శాతం యజమాని 12 శాతం పిఎఫ్ భవిష్య నిధిలో తప్పక వారి పేరు పైన జమచేయాలి. లేనియెడల వారి సంస్థపైన వారిపైన చట్టపరమైన చర్యలు కార్మికశాఖ అధికారి మరియు మాకు తెలిపిన వారిపైన చర్యలు తీసుకొని కార్మికులకు సరైన న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్మన్ జిందం కళ, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, జిల్లా లేబర్ శాఖ అధికారి రఫీక్, పిఎఫ్ అకౌంట్ ఆఫీసర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాస్, శ్రీకాంత్, అనిల్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, పెన్షనర్లు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**రామడుగు ప్రభాతవార్త:**



రామడుగు మండలకేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం మండల అద్యక్షులు కడారి రాయుడు, మాజీ ఉపసర్పంచ్ మండల కురుమ సంఘం అద్యక్షులు కడారి వీరయ్య తెలంగాణ రాష్ట్రం గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కడారి ఐలయ్య ముఖ్య అథితిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుతంతెలంగాణ రాష్ట్రంలో గొర్రెల పెంపకందారులకు ఎలాంటి సౌకర్యాలు లేవని గతంలో బీడు భూములు, చెలుకలు మేతకు అనుకూలంగా ఉండేవారని అన్నారు. నేడు భూములన్ని సాగు భూములైనందున ప్రస్తుత పరిస్థితి చాలా కష్టంగా ఉండి నేటి యువత వృత్తిలో ఇబ్బందులను ఎదుర్కుంటున్నారని తెలిపారు. వయోభారంతో బాదపడుతున్న గొల్ల కురుమలకు నెలకు ఐదువేల పెన్షన్‌తోపాటు గతంలో ఉన్న ఎస్ఎన్‌టి రిజర్వేషన్ పునరుద్దరించాలని యువతకు దళితబంధులాగా పది లక్షలు ఇచ్చి వృత్తిని ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కచ్చు లచ్చయ్య, గుంటి గంగయ్య, ఒగ్గరి కనుకయ్య, కడారి కనుకయ్య, కడారి అంజి, మొగిలి కిష్టయ్య, కడారి లచ్చయ్య, కడారి కొమురయ్య, మొగిలి శ్రీనివాస్, ఈరల్ల బీరయ్య, కడారి గంగయ్య, ముత్త రాజమల్లు, కడారి బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేగురుపల్లి లో బొడ్రాయి నిర్మాణానికి భూమి పూజ

**మానకొండూర్,ప్రభాతవార్త :**



మానకొండూర్ మండలంలోని వేగురుపల్లి గ్రామంలో మార్చి 13 నుండి 18 వకు భూలక్ష్మీ, మహాలక్ష్మీ, బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రతిష్టాపన గద్దె నిర్మాణానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, కనుకుంట్ల అభిలాష్, గ్రామ పెద్దలతో కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మందల మల్లారెడ్డి, ఊటూరు సొసైటీ డైరెక్టర్ మండల సంపత్‌రెడ్డి, చర్లపల్లి నరసయ్య, నిట్టూరు పుల్లయ్య, దాసరి సుధాకర్ రెడ్డి, బండారి లక్ష్మణ్, కొత్త మల్లేశం, వెల్ది లక్ష్మీనారాయణ, ఇట్టవేని సంపత్, తదితరులు ఉన్నారు.

## మానిటరింగ్ పక్కాగా చేయాలి

**- ఎంఇఒ అంబటి వేణుకుమార్**

**రామడుగు ప్రభాతవార్త:**



సిసిఈ మానిటరింగ్‌ను పక్కాగా చేయాలని ఎంఇఒ అంబటి వేణుకుమార్ అన్నారు. మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సిసి రికార్డులను సోమవారం మానిటరింగ్ టీమ్ సభ్యులు తనికి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానిటరింగ్ టీమ్ తమ ఫార్మాట్లో ఎలాంటి తప్పులు నమోదు కాకుండా చూడాలని అన్నారు. ప్రతీ రికార్డును తనికి చేస్తూ మార్కులను వెరిఫై చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ టీమ్ లీడర్ టి. కమల, మెంబర్స్ అవదూత శ్రీనివాస్, మచ్చ పవన్‌కుమార్, స్కూల్ హెచ్ఎం ఉప్పుల శ్రీనివాస్, కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, టీచర్స్ పాల్గొన్నారు.

## అవార్డు అందుకున్న రాజేంద్రప్రసాద్

**కోరుట్ల, ప్రభాతవార్త**



సామాజిక సేవారంగంలో విశిష్ట సేవలను అందజేస్తున్న అసోసియేషన్ ఆఫ్ ఆలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది అలై కటుకం రాజేంద్రప్రసాద్‌కు సంస్థ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై వియం. రావు "అంబాసిడర్ ఆఫ్ గుడ్ విల్" అంతర్జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు. విశాఖ పట్టణంలో ఈ నెల 15వ అంతర్జాతీయ సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా సామాజిక సేవా సదస్సులో ప్రపంచ వ్యాప్తంగా సామాజిక సేవ రంగంలో సేవలు అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులను రంగంలో సేవలు అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులకు అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ద్వారా నేపాల్, బంగ్లాదేశ్, ఇండియా, ఫిలిప్పిన్, నైజారియా, అమెరికా దేశాలకు చెందిన 18మెందిక్ ఈ అవార్డులను ప్రదానం చేసినట్లు ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ అలై వియం. రావు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ఫాస్ట్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ తిరుపతి, డాక్టర్ శాంతమ్మ, అవినాష్, ఇంటరే న్షనల్ సెక్రటరీ రాజేశ్వర్‌రావు, పీఆర్ఓ బాలగంగాధరశాస్త్రి, జిలా ్ల కరీంనగర్, కోరుట్ల ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.




## ఊగిసలాడుతున్న పత్తి ధరలు

**-- గరిష్ట పత్తి ధర రూ. 7650**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఎన్నడు లేని విధంగా ఈ సంవత్సరం పత్తి ధరలు ఊగిసలాడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న ధరల హెచ్చు తగ్గుల ప్రభావం వల్ల పత్తి ధరలు నిలకడగా ఉండలేకపోతున్నాయి. కొద్ది రోజులుగా పత్తి ధరలు నిలకడ లేకుండా కొనసాగుతున్నాయి. నిలకడ లేని పత్తి ధరలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పత్తిని అమ్ముకోవాలో లేక నిలువ చేసుకోవాలో అర్థం కానీ పరిస్థితిలో రైతులు అయోమయానికి గురి అవుతున్నారు. జమ్మికుంట మార్కెట్‌లో సోమవారం పత్తి గరిష్ట ధర రూ. 7650 పలికింది. మార్కెట్ యార్డుకు 144 వాహనాలలో రైతులు 2099 క్వింటాళ్ళ విడిపత్తిని మార్కెట్‌కు తీసుకురాగా గరిష్ట పత్తి ధర రూ. 7650, మోడల్ ధర రూ. 7550, కనిష్ట ధర రూ. 7100 పలికింది. 14 మంది రైతులు 27 క్వింటాళ్ళ గోన సంచుల్లో పత్తిని విక్రయానికి తీసుకువచ్చారు. గోనెసంచుల్లో తీసుకువచ్చిన పత్తికి గరిష్ట ధర రూ. 7300, మోడల్ ధర రూ. 7100, కనిష్ట ధర రూ. 6300 చెల్లించి పత్తిని కొనుగోలు చేశారు. రైతులు నాణ్యమైన పత్తిని మార్కెట్‌కు తీసుకువచ్చి అధిక ధరలు పొందాలని మార్కెట్ కార్యదర్శి రెడ్డి నాయక్ రైతులకు సూచించారు.

## రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిన ఎంపిపి

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం హరిపురం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం



ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమానికి ఓదెల ఎంపిపి కునారపు రేణుక దేవి ముఖ్య అతిధిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... కంటి వెలుగు తెలంగాణ రాష్ట్రంలో కంటి చూపు సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ఈ పథకం రూపుదిద్దుకుంది. ఈ పథకాన్ని ప్రభుత్వ ఖర్చుతో ఉచితంగా తెలంగాణలోని అన్ని జిల్లాల ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు, మందులను అందజేస్తుందని తెలిపారు. కంటి పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను ఉచితంగా సమకూర్చడం జరుగుతుందని, సర్జరీలు, ఇతర చికిత్సలను ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందని, సాధారణ కంటి వ్యాధులకు మందులను సమకూర్చడం జరుగుతుందని, హానికరమైన కంటి వ్యాధుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండేటి మధు యాదవ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఎంపిడివో సత్తయ్య, ఎంపిఓ వాజీద్, డాక్టర్ నవాజ్, డాక్టర్ సృజన, ఓదెల మల్లిఖార్జున స్వామి దేవస్థానం డైరెక్టర్స్ మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కనికిరెడ్డి సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆవుల శ్రీనివాస్, వార్డు సభ్యులు గంధం పద్మ, గుండేటి కిష్టస్వామి, గుండేటి అరవింద్, కంది మల్లేష్, గుండేటి మహేందర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాధులను వేగవంతంగా పరిష్కరించబడాలి

**- జిల్లా ఎస్పి అఖిల్ మహజన్**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ఫిర్యాదులు వేగవంతంగా పరిష్కరింప చేయడంలో రిసెప్షన్ అధికారులు చురుకుగా వ్యవహరించాలని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదుల ప్రాధాన్యత సంబంధిత పోలీస్ స్టేషన్‌ల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం పోలీస్ స్టేషన్లకు చెందిన రిసెప్షన్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే పిటిషన్‌కు వచ్చే అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి చెందేలా సేవలందించాలన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి పాత్ర కీలకం అన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన రెండు రకాల ధృవికరణలతో వివరాలను అన్‌లైన్‌లో అఫ్లోడ్ చేయాలని అన్నారు. వివరాలను పై స్థాయి అధికారులు పరిశీలిస్తున్నారని విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతి నెల రివార్డులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి చంద్రయ్య సిఐ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల విజయవంతం కోసం పటిష్ట బందోబస్తు చర్యలు

**- జగిత్యాల జిల్లా ఎస్పీ భాస్కర్**





**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కొద్ది రోజుల్లో నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలు విజయవంతం చేసేందుకు పోలీసుశాఖ తరపున పటిష్టమైన బందబోస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ భాస్కర్ అన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించేందుకు సోమవారం క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. ధర్మపురి దేవస్థానంతో పాటు బ్రహ్మపుష్కరిణి(కోనేరు), పలు వీధులను సందర్శించి భద్రతా ఏర్పాట్ల గురించి స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు దేవస్థానం పాలకవర్గంతో చర్చించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని, అలాగే గోదావరి నదిలో స్నానమాచరించే భక్తులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఫిషరీశాఖ ద్వారా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, మహిళలకు, పిల్లలకు ఎలాంటి అవరోధాలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే అవసరమున్న చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. అలాగే గత సంవత్సరం నిర్వహించిన బ్రహ్మోత్సవాలకు సంబంధించి ఆల్బమ్‌లోని ఫోటోలను తిలకించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రకాష్, సిఐ కోటేశ్వర్, ఎస్ఐ కిరణ్ కుమార్, డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, దేవస్థానం అభివృద్ది కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, అభివృద్ది కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాధులను సత్వరమే పరిష్కరించాలి

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 32 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

# చింతల చెరువు రిజర్వాయర్ నుంచి అందని సాగునీరు



**- కాలువ పేరుకుపోయిన పూడిక**

**- ఎండిపోతున్న పంటలు, ఆందోళనలో రైతులు**

**ముత్తారం, ప్రభాతవార్త:** ముత్తారం మండలంలోని చింతల చెరువు 2టిఎంసి రిజర్వాయర్ నుంచి సాగునీరు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. ముత్తారం మండలంలోని కేశనపల్లి, ముత్తారం, దరియాపూర్, హరిపురం గ్రామాలకు చెందిన రైతులకు గత మూడు సంవత్సరాలుగా యాసంగి పంటకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చింతల చెరువు 2టిఎంసి రిజర్వాయర్ నుంచి సాగునీరు సరఫరా అయ్యే కాలువకు చెట్లు, చెత్తా చెదారంతో పేరుకుపోయాయి. దీంతో రైతులకు కాలువల ద్వారా నీరందక పోవడంతో యాసంగి పంట వేసిన రైతులకు ప్రతీ సంవత్సరం ఇదే పరిస్థితి నెలకొంటుంది. దీనిపై ఆయా గ్రామాల రైతులు ఉన్నతాధికారులకు ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల రైతులు వాపోతున్నారు. రిజర్వాయర్‌లో నీరు ఉన్నప్పటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోవ డం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కాలువల్లో పేరుకుపోయిన పూడిక తీతను తొలగించి యాసంగి పంటకు నీరు అందేలా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



## మహిళా మణులు కుటుంబ ఆదాయంలో

# భాగస్వామ్యులు కావాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రస్తుత కాలంలో కుటుంబం ఆనందదాయకంగా జీవించాలంటే మగవారితోపాటు ఆడవాళ్ల కుటుంబ ఆదాయంలో భాగస్వామ్యులు కావాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధి గంగానగర్‌లోని నాక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ సర్టిఫికేట్ల ప్రదానోత్సవానికి ఎమ్మెల్యే చందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి మహిళ స్వశక్తితో ఎదగాలని ఆయన సూచించారు. రామగుండం నియోజక వర్గంలోని నిరుపేద మహిళలకు సేవ చేయాలనే ధృడ సంకల్పంతో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారుగా 90 మహిళా సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది నిరుపేద మహిళలు ఆర్థిక పురోగతి సాధించారని చెప్పారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో నాక్ ద్వారా ఎతో మంది శిక్షణ పొంది, జీవితంలో స్థిరపడ్డారని అన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, సాగంటి శంకర్, నాక్ అధికారి అశోక్ కుమార్, నాయకులు అచ్చవేణు, తోకల రమేష్, సలీం బేగ్, యూత్ నాయకులు మేకల అబ్బాస్, ఇరుగురాల శ్రావణ్, చింటూ తదితరులున్నారు.

## అర్విన్ ట్రీలో వైజ్ఞానిక ప్రదర్శన




**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని స్థానిక అర్విన్ ట్రీ పాఠశాలలో ఎక్స్‌పీరియా 3 వైజ్ఞానిక ప్రదర్శన సోమవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని పాఠశాలల చైర్మెన్ బి. రమణరావు, డైరెక్టర్ బి. విజయలక్ష్మి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థి దశలో సృజనాత్మకతకు ఇలాంటి ప్రదర్శనలు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్య అనేది ఆలోచనా శక్తి అని చెప్పారు. ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన సోలార్ శక్తి, కాలుష్య నివారణ, వన్యప్రాణుల సంరక్షణ, మన తెలంగాణ చరిత్ర, రామాయణం, మన పండుగలు వాటి ప్రాశస్త్యం, విద్యుచ్ఛక్తి నమూనాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లూ బెల్స్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాత వార్త:** కరీంనగర్ పట్టణంలోని స్థానిక బ్లూ బెల్స్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజ్ఞాన శాస్త్రంలో రామన్ చేసిన పరిశోధనలు, సాధించిన విజయాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా అయ్యప్పస్వామికి సహస్ర కలశపూజ మహాకుంభాభిషేకం





- అధిక సంఖ్యలోపాల్గొన్న భక్తులు

**మంథని - ప్రభాతవార్త:** మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం 15వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 24వ తేదీ నుండి జరుగుతున్న వేడుకల్లో భాగంగా చివరిరోజైన సోమవారం స్వామివారికి వైభవంగా సహస్ర కలశపూజ, మహాకుంభాబిషేకం అత్యంత భక్తి శ్రద్దలతో కేరళ గురుస్వామి సంజీవ్ నంబూద్రి ఆద్వర్యంలో నిర్వహించారు. అయ్యప్పస్వామి దేవాలయంలో గత 4రోజుల నుండి శ్రీ గణపతి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ శివ, శ్రీ విష్ణు, శ్రీ జ్ఞానసరస్వతి, శ్రీ ప్రసూనాంజనేయ, నవగ్రహావిగ్రహాలతో పాటు ధ్వజ స్థంబానికి కేరళ తాంత్రిక విధానంలో ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. అనంతరం గర్బాలయంలోని శ్రీ అయ్యప్పస్వామి మూల విరాట్‌కు 1008 జంటలచే సహస్ర కలశపూజ సహస్ర కలశాభిషేకాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో కలకలలాడింది. మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, తాహసీల్దార్ బండి ప్రకాశ్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, డిప్యూటీ తాహసీల్దార్ గిరి ప్రత్యేకంగా స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మల్క రామారావు, ఎరుకల పోచం, కార్యదర్శి సింగారపు కిష్టయ్య, జక్కుల చంద్రశేఖర్, కొశాదికారి కొంతం రమేశ్, గుండా రాజు, నూకల శంకర్, నాగేంద్రస్వామి, భద్రయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర కరాటే ఛాంపియన్ షిప్‌లో కాకతీయహైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** అంతరా ష్ట్ర కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో మంథని పట్టణంలోని కాకాతీయ హైస్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభకనభర్చి గోల్డు మెడల్స్ సాధించారు. ఈనెల 26న కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన ఇంటర్‌స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో మంథని పట్టణంలోని కాకతీయహైస్కూల్ విద్యార్థులు అదు బ్తత ప్రతిభాపాటవాలు కనభర్చిటంతో పాటు కట్టాలో గ్రీన్ బెల్టు విభాగంలో గోల్డు మెడల్‌ను 7వ తరగతచదువుతున్న వడ్లకొండ శ్రీనిత అదేవిధంగా కట్టా వైట్ విభాగంలో 4వ తరగతి చదువుతున్న బండ రుత్విక్ గోల్డుమెడల్ సాధించారు. వీరిని పాఠశాల ప్రిన్స్‌పాల్ ప్రదీప్‌రెడ్డి, డైరక్టర్లు రవికిరణ్‌రెడ్డి, శ్రావణ్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి అభినందించారు.

# జనరంజకమైన పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యం

- పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- 42వ డివిజన్‌లో హాత్ సే హాత్ జోడో యాత్ర



**గోదావరిఖని, ప్రభాతవార్త:** జనరంజకమైన పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని పార్టీ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ 42వ డివిజన్‌లో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బొంతల రాజేష్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర సోమవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గడపగడపకు తిరుగుతూ ప్రజల కష్ట సుఖాలను తెలుసుకుంటూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంరగా ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో ప్రజలందరూ విసుగు చెందు తున్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే, రైతులకు రెండు లక్షల రూపాయలు రుణ మాఫీ చేస్తుందని, 500 రూపాయలకే సిలిండర్ ఇస్తుందని, పేద, సామాన్య ప్రజలందరికీ ఇళ్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇండ్ల పేరుతో 5లక్షల రూపాయలతోపాటు ఆరోగ్య శ్రీ ద్వారా 5లక్షల రూపాయలను వైద్య ఖర్చులకు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కాల్వ లింగస్వామి, ఎండి.ముస్తాఫా, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, గాదం విజయానంద్, పెద్దెల్లి ప్రకాష్, బొమ్మక రాజేష్, చుక్కల శ్రీనివాస్, నాయిని ఓదెలు, వీరబోయిన రవి యాదవ్, తాళ్లపల్లి యుగేంధర్, గట్ల రమేష్, నజీమోద్దిన్, ఆడేపు దశరథం, ఆడేపు రమేష్, అరికిల్ల బద్రి, గణేష్, ఆడేపు స్రవంతి, కీర్తి, వనిత, ఆబిద్, తిప్పారపు శ్రీనివాస్, కల్యాణి, సింహాచలం, పంజా శ్రీనివాస్ తదితరులున్నారు.



# పెండింగ్లో ఉన్న ఫీజు రియింబర్స్మెంట్ విడుదల చేయాలని

- జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు ఎబివిపి వినతి



**జగిత్యాల,ప్రభాతవార్త :** జగిత్యాల అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌ను కలిసి విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతి పత్రాన్ని అందజేసిన ఏబివిపి నాయకులు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మనువాడ నందు మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు రూ.5500 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉండగా వాటిని విడుదల చేయకపోవడంతో పేద మధ్య తరగతి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రైవేట్ కళాశాలలు లాభర్జనే ధ్యేయంగా విద్యార్థుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికంగా ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల పైన చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రావలసిన ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలను అందేలా చూస్తానని జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించడం పట్ల ఎబివిపి నాయకులు జిల్లా కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విస్తారక్ నల్ల నవీన్, అంజి, వినయ్, నిఖిల్, సాయికిరణ్, మణికంఠ, ఏబివిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతిభ పట్టం కట్టిన ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్ రామన్ ఫేర్-2023

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** భారతరత్న నోబెల్ అవార్డు గ్రహీత సర్‌సివి రామన్ సేవలు ఎంతో చారిత్రాత్మకమైనవని, విశిష్టమైనవని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేంధర్‌రెడ్డి స్థానిక కృష్ణానగర్, శివవీధిలోని ఆల్ఫోర్స్ ఇ టెక్నో స్కూల్లో వేడుకగా నిర్వహించినటువంటి జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసినటువంటి ఆల్ఫోర్స్ ఎడ్యు ఎక్స్‌లెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. అంతకుముందు వారు సివి రామన్ గారి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి ప్రారంభించారు. సివి రామన్ చిన్నతనం నుండే వైజ్ఞానిక శాస్త్రంలో గొప్ప విషయాలను కనుగొన్నారని, అద్బుతంగా రాణించాలని వారు చెప్పారు. తనదైన శైలితో విభిన్నమైన ఆలోచనలతో వెలుగుకి సంబంధించిన పరిశోధనలు చేశారని చెప్పారు. నేటికి వారి సలహాలు సూచనలు పలు దేశాలలో ఆచరణలో ఉన్నాయని, వారు రూపొందించిన రామన్ ఎఫెక్ట్ నేటికి ఎన్నో సత్ఫలితాలు ఇస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ వారి మార్గదర్శకాలు తూచా తప్పకుండా ఆచరించి పాటించినట్లయితే అద్భుత ఫలితాలు సాధిస్తాయని చెప్పడంతో ఎటువంటి అతిసయోక్తి లేదు అని చెప్పారు. పాఠశాలలో వార్షిక విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులు వారి ఆలోచనలను తెలుపుతున్నామని, కార్యరూపం దాచుతున్నామని చెప్పారు. అందులో భాగంగానే నేడు మన దేశంలో వారు కన్నటువంటి రామన్ ఎఫెక్ట్ గుర్తించిన సందర్భంగా జరుపుకునేటువంటి జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనలను చేపట్టడం జరిగిందని చెప్పారు. ఇందులో సుమారు 450 మంది విద్యార్థులు వివిధ ఆకర్షణీయమైన ఆలోచింప చేసే నమూనాలను రూపొందించి వీక్షకులకు సందర్శకులకు అత్యుత్తమంగా వర్ణించి చెప్పారు. మోడల్ ప్యాడి మండి లైఫ్, ఆటోమేటిక్ సోలార్, స్ట్రీట్ లైటింగ్ సిస్టం, ఎలక్ట్రొలైసిస్, కెమికల్ చమేలి, ఎన్ రెయిన్బో కెమికల్, నేషనల్ ఫ్లాగ్ డ్రిప్ ఇరిగేషన్, స్టేజెస్ ఆఫ్ ఫోటోస్, కరోనా వైరస్, ల్యాండ్ సెల్ ప్రత్యేకంగా విద్యార్థుల రూపొందించినటువంటి మ్యాజిక్ డోర్ రసాయనంతో ఆనందం అద్బుతం నమూనాలు చాలా ఆకర్షింపజేశాయి. సుమారు 200 మంది విద్యార్థులు వివిధ ప్రదర్శనలతో వారి మేదస్సు ప్రదర్శించి సందర్శకుల మన్నలను పొందారు. సందర్శకులకు వచ్చిన తల్లిదండ్రులు విద్యార్దులు వర్ణించిన విధివిధానాలకు ఆకర్షితులై అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అత్యుత్తమ నమూనాలు రూపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# తెలంగాణలో దారుణంగా రోడ్ల పరిస్థితి

- బిజెపి రాష్ట్ర నాయకులు సొమారపు లావణ్య అరుణ్‌కుమార్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణలో రోడ్ల పరిస్థితి దారుణంగా తయారయ్యిందని బిజెపి రాష్ట్ర నాయకులు సొమారపు లావణ్య అరుణ్‌కుమార్ అన్నారు. ప్రజా గోస-బిజెపి భరోసాలో భాగంగా 5వ ఇంక్లయిన్ మండలం విఠల్‌నగర్ శక్తి కేంద్రం అధ్యక్షులు కర్రావుల డేవిడ్ ఆధ్వర్యంలో 184, 185, 186 పోలింగ్ బూత్‌లకు సంబంధించి సోమవారం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో తెలంగాణ రాష్ట్రంలో నిర్మాణం అయిన జాతీయ రహదారులు తప్ప మిగతా రోడ్లన్ని అధ్వాన్నంగా తయారయ్యాయని, అవి ఏమాత్రం మరమ్మత్తులకు నోచుకోవడం లేదని అన్నారు. బంగారు తెలంగాణ ఏమో గానీ అభివృద్ధి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ మాయ మాటలు చెప్పేందుకు వచ్చే బిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు గాండ్ల ధర్మపురి, కొమ్మ శ్రీనివాస్, ఐత పవన్, వేల్పులశ్రీనివాస్, రాజేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేసీఆర్ కుటుంబం చేతిలో బందీ అయిన తెలంగాణ

**- జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ**



**వేములవాడ, ప్రభాతవార్త :**
కేసీఆర్ కుటుంబం చేతిలో తెలంగాణ రాష్ట్రం బందీ అయిందని, రాబోయే కాలంలో ప్రజలు గడీలు బద్దలు కొట్టి విడిపించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ అన్నారు. వేములవాడ మండలం మర్రిపల్లి, నాగాయపల్లి, బాలరాజుపల్లి గ్రామాల్లో శక్తి కేంద్రం ఇంచార్జ్లు ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగాలు చేస్తే ఏర్పడ్డ తెలంగాణను రాబందులవలె కేసీఆర్ కుటుంబం పీక్కుని తింటుందని, నీళ్ల నియామకాలు అని దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్రూం అని చెప్పి ఏ ఒక్కమాట కూడా నిలబెట్టుకోని ప్రభుత్వం తెలంగాణ వస్తే యువకులకు మరియు పేద బడుగు బలహీన వర్గాలకు బతుకులు మారతాయని తెలంగాణ రావాలని శ్రీకాంతచారి లాంటి 1100 మంది యువకులు అమరులై తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబం లక్షల కోట్ల రూపాయలు వెనకేసుకుని నేడు టిఆర్ఎస్ పేరును బీఆర్ఎస్గా మార్చి తెలంగాణ అమరుల త్యాగాలను మరిచిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను గ్రామపంచాయతీలో 80 శాతం నిధులను ఇస్తున్నారని బాత్రూం మొదలు ఇంకుడు గుంతలు, సీసీ రోడ్లు, ఎల్ఈడి బల్బులు, స్మశాన వాటికలు, డంప్యార్డ్ రైతు వేదికలు ప్రతి దానిపై 80 శాతం నిధులు కేంద్ర ప్రభుత్వానివేనని ఇట్టి విషయాన్ని గల్లీ గల్లీలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ ద్వారా ప్రజలకు తెలియజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురవేసేందుకు పేద ప్రజలకు అండగా నిలబడాలని శక్తి కేంద్రాల ఇంచార్జిలు, బూత్ అధ్యక్షస్థాయి నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బండ మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి, శక్తి కేంద్రం ఇంచార్జి చెట్టిపల్లి రవి కిశోర్, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, అంజయ్య, చంద్రశేఖర్, ఎల్లయ్య, రాజేశం, బిజెపి గ్రామశాఖ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# కేసీఆర్ నగర్ కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలి

**- సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ**



**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలం మండేపల్లి శివారులో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లకు సంబంధించి కేసీఆర్ నగర్ కాలనీలో ప్రభుత్వం బస్సు సౌకర్యంతో పాటు ఇతర సదుపాయాలను వెంటనే కల్పించాలని సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ అన్నారు. ఈ మేరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కోడం రమణ మాట్లాడుతూ ప్రభుత్వం సిరిసిల్ల పట్టణంలో ఇల్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను అందించడం కొరకు తంగళపల్లి మండలంలోని మండేపల్లి శివారులో దాదాపు 1260 డబుల్ బెడ్రూం ఇండ్లను నిర్మించి లబ్ధిదారులకు అందించడం జరిగిందని కానీ అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు అందరూ కార్మికులుగా పనిచేస్తున్నారని వీరందరూ రోజువారీగా పని నిమిత్తం సిరిసిల్లకు వచ్చిపోయేందుకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తూ పెద్ద ఎత్తున ఆర్థిక ఇబ్బందులకు గురికావడం జరుగుతుందని రోజువారీగా పనిచేస్తే వచ్చే డబ్బులు చాలా వరకు ఖర్చు అయ్యే పరిస్థితి ఉందని అందువల్ల జిల్లా కలెక్టర్ వెంటనే కేసీఆర్ నగర్ కాలనీకి బస్సు సౌకర్యం కల్పించాలని, అలాగే కేసీఆర్ నగర్ కాలనీలో స్మశాన వాటిక, హాస్పిటల్, అంగన్వాడీ స్కూల్, నీటికోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మూషం శంకర్, సామల కవిత, నక్క దేవదాస్, శ్రీపతి ముని తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం

**- ఎంపీపీ మానస రాజు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలం సారంపల్లి గ్రామంలో రెండోదశ కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ పడగల మానస ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి వెలుగును ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్రంగా మార్చడానికి చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. రాష్ట్ర సర్కార్ ఇప్పటికే ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా హెల్త్ ప్రొఫైల్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్షలతో పాటు కంటి అద్దాలను రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల సింగిల్విండో వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, స్థానిక సర్పంచ్ కొయ్యడ రమేష్, ఎంపిటిసి గుగ్గిళ్ళ లావణ్య ఆంజనేయులు, వైద్యాధికారి డాక్టర్ రేఖ, ఉపసర్పంచులు పర్శరాములు, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, మైనారిటీ నాయకులు షేక్ అబుబాకర్, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామాలను తీర్చిదిద్దాలి

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలంలో అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మూడు రోజుల పాటు జరిగే స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై సోమవారం చందుర్తి, రుద్రంగి మండలంలో అన్ని గ్రామాల సర్పంచులకు, ఎంపిటిసిలకు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లోని సంపూర్ణ పారిశుధ్యం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. ప్లాస్టిక్ నిరోధానికి సహకరించాలన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి, రుద్రంగి ఎంపీడీవోలు రవీందర్, శంకర్ నాయక్ ఉపాధిహామీ ఏపీవో రాజయ్య, ఎంపీవో ప్రదీప్, ఐకెపి ఎపిఎం రజిత, ఐసిడిఎస్ సిబ్బంది, అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గొర్రెలకు మేకలకు ఉచితంగా నట్టల మందు పంపిణీ

**- కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు**

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల గ్రామంలో గొర్రెలకు, మేకలకు ఉచితంగా పంపిణీ చేసే నట్టల మందు కార్యక్రమాన్ని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వెంకట్రావులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూగజీవాల సంరక్షణకు ప్రతి ఒక్క రైతు కృషిచేయాలన్నారు. ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే నట్టల ముందును మూగజీవాలకు ఖచ్చితంగా వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సతీష్రెడ్డి, వైద్యాధికారులు, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ ప్రచారంగా మారిన ఆసుపత్రి భూమిపూజ కార్యక్రమం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండల కేంద్రంలో కోటి 50 లక్షల భవన నిర్మాణ భూమి పూజకు మండలంలోని సర్పంచుల ను, ఎంపిటిసిలను ఆహ్వానించక పోవడంతో పాటు శిలాఫలకంపై పేర్లను పెట్టకపోవడం శోచనీయ మని, జోగాపూర్ ఎంపిటిసి మ్యాకల గణేష్ అన్నారు. సోమవారం చందుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో నిర్మించే ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ కార్యక్రమానికి టిఆర్ఎస్ పార్టీ ప్రచార సభగా మార్చారని ఆయన అన్నారు. వెంటనే శిలాఫలకంపై మండలంలోని అన్ని గ్రామాల ప్రజాప్రతినిధుల పేర్లను పెట్టాలని లేనిచో ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు.

## మృతుని కుటుంబానికి ఎన్ఆర్ఐ సహాయం

**చందుర్తి, ప్రభాతవార్త :**



చందుర్తి మండలం కట్టలింగంపేట గ్రామానికి చెందిన గుడిపల్లి తిరుపతి(35) ఈ నెల 16న అనారోగ్యంతో మృతిచెందగా నిరుపేద కుటుంబం కావడంతో ఈ విషయం కట్టలింగంపేట గ్రామానికి చెందిన గణేష్ అనే యువకుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా ఎన్ఆర్ఐ బొల్లి కుమార్ పోస్టును చూసి బాధిత కుటుంబానికి 5,116లు పంపించగా అతని కుటుంబానికి బొల్లి దేవేందర్, ఆకుల ఎల్లయ్య, దేశవేణి గణేష్లు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగిలి సురేష్, మారుపాక రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలి



**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి, మోత్కురావుపేట గ్రామాల మధ్యలో అటవీ ప్రాంతంలో గల గండి మైసమ్మ ఆలయం నిర్మాణానికి అటవీశాఖ అధికారులు అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఫారెస్ట్ అధికారి బాలామణిని చందుర్తి మండల ప్రజాప్రతినిధులు సోమవారం కలిసి విజ్ఞప్తి చేశారు. ఇందుకు జిల్లా ఆఫీసర్ సానుకూలంగా స్పందించి గండి మైసమ్మ ఆలయ స్థలాన్ని పరిశీలించిన తర్వాత అనుమతి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, ఉపసర్పంచ్ చిర్రం తిరుపతి, సింగిలివిండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పోతరాజు నగేష్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్ పాల్గొన్నారు.

## నేడు వీరుని తండాలో పౌరహక్కుల దినోత్సవం

**రుద్రంగి, ప్రభాతవార్త :**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రుద్రంగి మండలం వీరుని తండా గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం ఉదయం 11 గంటలకు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు రుద్రంగి తహసీల్దార్ భాస్కర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ఎంపీపీ, జడీనపటీసీ, వైస్ ఎంపీపీ, రుద్రంగి, వీరునితండా సర్పంచులు, కోఆప్షన్ సభ్యులు, మానాల ఎంపీటీసీ, ఎంపిడివో, ఎస్ఐ, అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# మహిళా మణులు కుటుంబ ఆదాయంలో భాగస్వామ్యులు కావాలి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



ప్రస్తుత కాలంలో కుటుంబం ఆనంద దాయకంగా జీవించాలంటే మగవారితో పాటు ఆడవాళ్లు కుటుంబ ఆదాయంలో భాగస్వామ్యులు కావాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. సోమవారం రామగుండం కార్పొరేషన్ 8వ డివిజన్ పరిధి గంగానగర్‌లోని నాక్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ సర్టిఫికేట్ల ప్రదానోత్సవానికి ఎమ్మెల్యే చందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి మహిళ స్వశక్తితో ఎదగాలని ఆయన సూచించారు. రామగుండం నియోజక వర్గంలోని నిరుపేద మహిళలకు సేవ చేయాలనే దృఢ సంకల్పంతో విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారుగా 90 మహిళా సాధికారత కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది నిరుపేద మహిళలు ఆర్థిక పురోగతి సాధించారని చెప్పారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలో నాక్ ద్వారా ఎతో మంది శిక్షణ పొంది, జీవితంలో స్థిరపడ్డారని అన్నారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు దాతు శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, సాగంటి శంకర్, నాక్ అధికారి అశోక్ కుమార్, నాయకులు అచ్చవేణు, తోకల రమేష్, సలీం బేగ్, యూత్ నాయకులు మేకల అబ్బాస్, ఇరుగురాల శ్రావణ్, చింటూ తదితరులున్నారు.

## ముత్తారం మండల గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా దేవేందర్ గౌడ్ నియామకం

*ముత్తారం, ప్రభాతవార్త.*



ముత్తారం మండల గౌడ జన హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షునిగా దేవేందర్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టే విజయ్‌కుమార్ గౌడ్ ఆదేశాలతో రాష్ట్ర కార్యదర్శి మాచిడి రవితేజ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కోల విజయ్‌కుమార్ గౌడ్ దేవేందర్ గౌడ్‌కు సోమవారం పారుపల్లి గ్రామంలో నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన గౌడ జన హక్కుల పోరాట సమితి నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గౌడ హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని అన్నారు. కార్యక్రమంలో బోడ బాపు గౌడ్, కోట ఎల్లయ్య గౌడ్, బోడ శ్రీను గౌడ్, బోడ రాములు గౌడ్, బోడ చిన్న మల్లయ్య గౌడ్, మెట్టు రామ లక్ష్మణ్, మెట్టు సమ్మయ్య గౌడ్, కలవల శ్రీను గౌడ్, బోడ రాజయ్య గౌడ్, మాదాసి సమ్మయ్య గౌడ్, భూషణవేన సంతు గౌడ్, భూషణవేన లక్ష్మణ్ గౌడ్, కోట వీరేశం గౌడ్, బోడ మధూకర్ గౌడ్, బోడ అరవింద్ గౌడ్ తదితరులున్నారు.

## నేడు ప్రొవిజనల్ మెరిట్ జాబితా ప్రదర్శన

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

పెద్దపల్లి జిల్లా పరిధిలో జాతీయ ఆరోగ్య మిషన్ కింద ఆయుష్ విభాగంలో ఖాళీగా ఉన్న ఆయుష్ వైద్యధికారుల పోస్టుల ఉద్యోగ ప్రకటనకు సంబంధించి ప్రొవిజనల్ మెరిట్ జాబితాను ఈ నెల 28న ఉదయం 11గంటలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం నోటీసు బోర్డుపై ప్రదర్శించడం జరుగుతుందని, జిల్లా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాలో అభ్యంతరాలు ఉన్న వారు సంబంధిత డాక్యుమెంట్‌లు ఈ నెల 28 నుంచి మార్చి 04 వరకు సమయం 5గంటల లోపు పరిష్కరించుకోవాలని, ఆ తదుపరి జాబితాలో ఎలాంటి సవరణలు ఉండవని తెలిపారు.

## సింగరేణి ఓబి కాంట్రాక్టు కార్మికుల సమావేశం

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గోదావరిఖని బృందావన్ ఫంక్షన్ హాల్‌లో కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో సింగరేణి ఓబి కాంట్రాక్ట్ కార్మికుల సమావేశం సోమవారం జరిగింది. ఓబిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు రావాల్సిన వేతనాల సవరణ కోసం కార్మిక సంఘాల జెఎసి తలపెట్టిన మార్చి 6న సమ్మెను విజయవంతం చేయాలని, కార్మికులు అందరూ ఒక తాటిపై ఉండి పార్టీలకు అతీతంగా కలిసి రావాలని, హక్కులను సాధించుకునే విధంగా పోరాటాలకు సిద్ధం అయ్యి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, శనిగల శ్రీనివాస్, కౌశిక్ హరి, పూసాల తిరుపతి, మద్దెల శ్రీనివాస్, తోకల రమేష్, ఆకుల వెంకన్న తదితరులున్నారు.

## ఫిబ్రవరి 28న సదరం స్లాట్ బుకింగ్

**-డిఆర్‌డిఓ వి.శ్రీధర్**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

దివ్యాంగుల వైద్య నిర్ధారణ కోసం, పరీక్షల కోసం ఫిబ్రవరి 28న మంగళవారం ఉదయం 11గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యూవల్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు మార్చి 2, 16 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్‌ల కోసం, దృష్టిలోపం ఉన్న వారు మార్చి 9 నాటికి స్లాట్ కోసం, మానసిక అంగ, వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు మార్చి 15న స్లాట్ కోసం, వినికిడి లోపం గల వారు మార్చి 23 నాటి స్లాట్ నమోదు కోసం, ఫిబ్రవరి 28న ఉదయం 11గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తు దారు దివ్యాంగుల రసీదుతోపాటు వికలాంగత్వ పరీక్ష కాపీ, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని డిఆర్‌డిఓ తెలిపారు.

## అసత్యాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**-బిఆర్ఎస్ కౌన్సెలర్ల ధ్వజం**

*పెద్దపల్లి, ప్రభాతవార్త.*



నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఆరోపణలు చేయడం సిగ్గు చేటని బిఆర్ఎస్ కౌన్సెలర్లు ధ్వజమెత్తారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా విజయరమణారావు ఇంటింటికి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్‌ను మరో చోటికి తరలించి , మార్కెట్ స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించడం ఆయన సిగ్గు మాలిన రాజకీయానికి నిదర్శనమని అన్నారు. రూ.5కోట్లతో ఆధునిక మార్కెట్ నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని, అదేవిధంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రూ.2కోట్ల నిధులను వెచ్చించి వ్యవసాయ మార్కెట్ వద్ద వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన సైతం పూర్తయ్యిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన పనులను చెప్పుకోవాల్సిన విజయరమణా రావు, అది మరిచి పోయి ప్రస్తుత ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే దాసరిపై చేసిన ఆరోపణలను నిరూపించకపోతే తమ నుంచి ప్రతి ఘటన తప్పదని, ముచ్చటగా మూడోసారి సైతం ఓడించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సెలర్లు ఉప్పు రాజు, ఇల్లందుల క్రిష్ణమూర్తి, లైశెట్టి బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్, పాగాల శ్రీకాంత్, సోని, జావిద్, సాబీర్ ఖాన్, ఖదీర్ ఖాన్, బొంకూరి మధు తదితరులున్నారు.




## మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి

**- 42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని 42వ డివిజన్ కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ అన్నారు. 42వ డివిజన్ పరిధిలోని తిరుమల్‌నగర్‌లో నవదుర్గ సమైక్య జనరల్ బాడీ సమావేశం సోమవారం జరిగింది. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. కార్యక్రమానికి కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలో మహిళల అభ్యున్నతికి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. సమైక్య సభ్యులు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేసే విధంగా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో బాల మీనాక్షి, మార్తం అనూష, ఆడేపు స్రవంతి, బొమ్మిడి స్వరూప, పిల్లి చంద్రకళ, పెద్దటి అంజలి, శనిగరపు శారద, సమ్మెట స్వప్న, కుంట పద్మ, బొందుల లక్ష్మి, కొక్కుల పద్మ తదితరులున్నారు.

## గ్రామాలలో ప్రజల మౌళిక వసతులే ప్రభుత్వ లక్ష్యం

**-- సిసి రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే దాసరి**

*ఓదెల, ప్రభాత వార్త:*



గ్రామాలలో ప్రజల మౌళిక వసతులే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి అన్నారు. ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా 20 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్డు ల నిర్మాణానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే దాసరి విచ్చేసి శంఖుస్థాపనను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... గ్రామాలలో ప్రజలకు మరిన్ని మౌళిక వసతుల కోరకు మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకుని ప్రజలందరూ సంక్షేమ ఫలాలు పొందుతున్నారని అన్నారు. రోడ్డు, డ్రైనేజీలు తెలంగాణ రాక ముందు తెలంగాణ వచ్చిన తర్వాత ఎలా ఉన్నాయో మనకు కళ్ళకు కనబడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుకాదేవి, మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు కావేటి రాజు, నాయకులు ఆకుల మహేందర్, సర్పంచ్ సామ మణేమ్మ శంకర్, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్, మహేష్, గుండేటి మధు, పోతర్ల శ్రీణివాస్, గుర్రం పద్మ, పోతుగంటి రాజు, చింతం మొగిళి, నాయకలు బండారి ఐలయ్య, దొడ్డే శంకరయ్య, సాతురి రవి, సాతురి రాజేశం, మేకల సమ్మయ్య, మద్దెల శ్రీనివాస్, తొట చందు, శంకర్, దివాకర్, రమేష్, కరుణాకర్, క్యాదాసి రమేష్, అనిల్, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉప సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు

**- ఐటీడీఏ ఏపీఓ (జనరల్) కనక భీంరావు**

<u>ఉట్నూర్, ప్రభాతవార్త:</u>

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. గుడిహత్నూర్ మండలంలో మచ్చాపూర్ గ్రామానికి చెందిన నైతం లింబాజీ స్వయం ఉపాధికి ఆర్థిక సాయం మంజూరు చేయాలని, లింగాపూర్ మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన జె. సురేష్ తనకు సీఎం గిరి వికాసం పథకం ఇంద బోరుబావి, విద్యుత్ మోటార్ మంజూరు చేయాలని, గుడిహత్నూర్ మండలం తోషం గ్రామానికి చెందిన కె. అనసూయబాయి తమకు ఎడ్లబండి మంజూరు చేయాలని కోరారు. ఆయా అర్జీలను పరిశీలించిన ఏపీఓ శాఖల వారీగా కేటాయించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొమురం బాలు, ఏపీఓ (పీవీటీజీ ), ఆత్రం భాస్కర్, ఓఎస్డీ డి కిష్టయ్య, ఏవో రాంబాబు, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.



# సీసీఐ పున: ప్రారంభానికి జిల్లా ప్రజలు ఉద్యమించాలి

**- సీసీఐ భూములను పరిరక్షించాలి**

**-సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్. వీరయ్య**

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>

ఆదిలాబాద్ జిల్లాలోని ఏకైక ప్రభుత్వ రంగ పరిశ్రమ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) భూములను కాపాడాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. పార్టీ ప్రతినిధి బృందంతో సీసీఐ భూములను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాకి తలమానికంగా వెలుగొందిన సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ పరిశ్రమను పున: ప్రారంభించాలన్నారు. సీసీఐ సాధన సమితి పేరుతో సీపీఎం ఇతర పార్టీలు ప్రజా కార్మిక సంఘాలను కలుపుకొని ఒక వైపు పోరాటం చేస్తున్నామన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం ఈ పరిశ్రమను యంత్రాలను భవనాలను తుప్పు కింద అమ్మేయాలని టెండర్లు పిలిచిందన్నారు. దానిని కూడా అడ్డుకున్నామన్నారు. పరిశ్రమ ప్రారంభమైతే జిల్లా అభివృద్ధికి సోపానంగా మారుతుందని,యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మరోవైపు భూ భకాసురులు సీసీఐ పరిశ్రమ భూములను కాజేయాలని ప్రయత్నాలు మొదలు పెట్టారన్నారు. పరిశ్రమకు ప్రభుత్వ భూమి 800 ఎకరాలు లీజు భూమి 1200 ఎకరాలు ఉండగా నేడు ఆ భూములను కాజేయాలని కుట్రలు పన్నుతున్నారు. మరోవైపు భూములలో అక్రమంగా లే అవుట్లు వేస్తూ వ్యాపారం చేస్తున్నారన్నారు. జిల్లా కేంద్రానికి అనుకొని ఉన్న ఈ భూములలో ఇన్ని అక్రమాలు జరుగుతున్న సీసీఐ అధికారులు, జిల్లా కలెక్టర్ చూసి చూడనట్లు వ్యవహరించడం భావ్యం కాదన్నారు. అన్యాక్రాంతమవుతున్న పరిశ్రమ భూములను పరిరక్షించాలని అక్రమ లేఔట్లు వేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పరిశ్రమను పున: ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో ప్రజలను రైతులను ఐక్యం చేసి సీసీఐ భూముల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బండి దత్తాత్రి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లంక రాఘవులు, అన్నమొల్ల కిరణ్, జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ ఆశన్న, ఎం. గంగన్న, రైతు సంఘం నాయకులు లోకరి పోశెట్టి, డి. వెంకన్న, కేవీపీఎస్ నాయకులు జి. స్వామి, భూ నిర్వాసితులు సంఘం నాయకులు అరవింద్, ఈశ్వర్ దాస్ పాల్గొన్నారు.

# సైఫ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

<u>నేరడిగొండ, ప్రభాతవార్త:</u>



ప్రీతి మృతికి కారణమైన సైఫ్‌పై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని నేరడిగొండ మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి సోలంకి ప్రశాంత్, సాబ్లే సంతోష్ సింగ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైఫ్ అనే వ్యక్తి రెడ్ హ్యాండెడ్‌గా దొరికినా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కాపాడటానికి ప్రయత్నిస్తోందని ప్రశ్నించారు. ఎందుకంటే ఆయన మన రాష్ట్ర శాంతి భద్రతలను కాపాడే హోం మంత్రికి బంధువు, ఆయనపై చర్యలు తీసుకోవడానికి ఈప్రభుత్వం జంకుతుందన్నారు. మెదక్‌లో లాకప్‌డెత్ అయితే రూ.50లక్షలు పరిహారం ఇవ్వాలన్న రేవంత్‌రెడ్డి ఇప్పుడు ఎందుకు మాట్లాడలేదన్నారు. బహుజన్ పార్టీ అనే బీఎస్‌పీ మాట్లాడలేదూ. ఎక్కడో జరిగితే ఇక్కడ క్యాండిల్ ర్యాలీలు తీసి మేధావులు మాట్లాడలేదు. ఈసైఫ్ మెడికో కాదని, అతను ఓ సైకో అన్నారు. వెంటనే అతడిని ఉరి తీయాలని డిమాండ్ చేశారు.

# నట్టల నివారణ మందు పంపిణీ

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>



తలమడుగు మండలంలోని లాల్‌గాడ, లక్ష్మీపూర్ గ్రామాల్లో సోమవారం గొర్రెలు, మేకలకు రెండో విడత నట్టల నివారణ కార్యక్రమాన్ని పశు వైద్యాధికారి డాక్టర్ దూద్‌రాం రాథోడ్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార్య క్రమాన్ని స్థానిక సర్పంచ్ తొడసం రాధా మనోహర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిబిరాన్ని గొర్రెలు, మేకల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు గోస మల్లయ్య, సిబ్బంది స్వామి, సుదర్శన్, గోపాల్ మిత్రులు జంగు ఆశన్న పాల్గొన్నారు.

# ఎస్సై పద్మకు సన్మానం

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>



తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో గల సాయిబాబా ఆలయంలో స్వామి వారి వ్రతాన్ని ఉపయోగించే నూతన రథంను ఆదిలాబాద్ జిల్లా మహిళ పోలీసు స్టేషన్ ఎస్సై పద్మ విరాళంగా సోమవారం అందజేశారు. పద్మను గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. అనంతరం బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథం పంపిణీ చేసిన దానికి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పొచ్చన్న పాల్గొన్నారు.

# బరంపూర్ బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>



తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామంలోని బీసీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆ సంఘం నాయకులు సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాదురి రామాకాంత్, ఉపాధ్యక్షులు టీఎన్ శాస్త్రీ, ప్రధాన కార్యదర్శి కత్తెర్ల శశికాంత్ యాదవ్, కోశాధికారి యు. గణేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లపు వినోద్, ప్రచార కార్యదర్శి పి. లక్ష్మణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ చింతపండు నర్సిములు, సలహాదారు ఈ స్వామి, వీరిని సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు మాట్లాడుతూ బరంపూర్ గ్రామంలో బీసీ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# ఆదిలాబాద్ వార్త

# ఆదివాసీ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>



ఆదివాసీ సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని ఆదివాసీ నాయక్‌పోడు ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సంగెపు ఈశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రం లోని బీఈడీ కళాశాల వద్ద గల భీమన్న ఆలయం వద్ద బీమన్న పండుగను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నాయక్ పోడ్ సంఘం ఆధ్వర్యంలో భీమన్న పండుగను పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. అందరి సహకారంతో భీమన్న ఆలయ నిర్మాణం చేపట్టాలనుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తమ్మల గంగన్న, శ్రీనివాస్, రాజేష్, గంగయ్య, గణపతి పాల్గొన్నారు.

# చదువు, ఆటలు రెండు ముఖ్యమే...

**- ఒలంపిక అసోసియేషన్ అధ్యక్షులు బాలూరి గోవర్ధన్**

<u>ఆదిలాబాద్, ప్రభాతవార్త:</u>



ప్రతి విద్యార్థికి చదు వు, ఆటలు రెండు కళ్ల లాంటివని, ఈరెండు ఎంతో ముఖ్యమని ఆది లాబాద్ జిల్లా ఒలంపిక అసోసియేషన్ అధ్య క్షులు బాలురి గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఆటు చదువును, ఇటు ఆట లను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. ఖేలో ఇండియాలో భాగంగా జుడోలో ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యార్థి కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించిన పట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా జుడోలు రాణించిన లక్ష్మణ్, డ్యాంజిల్‌లతో పాటు వారికి శిక్షణనిచ్చిన కోచ్ రాజును శాలువాతో సత్కరించి అభినందించారు. ఈసందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ లక్ష్మణ్ జాతీయ స్థాయిలో గోల్డ్‌మెడల్ డ్యాంజిల్ అసోసియేషన్ బ్రాస్ మెడలు సాధించడం ఆదిలాబాద్ జిల్లాకే గర్వ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ప్రభాకర్‌రెడ్డి తదితరలు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో శ్రీమంతం

<u>ఉట్నూర్, ప్రభాతవార్త:</u>



మండలంలోని ఘన్పూర్ గ్రామ పంచాయతీలోని అనుబంధ గ్రామమైన చింతగూడ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలోని శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఉట్నూర్ మండల ఎంపీపీ పంద్రం జైవంత్‌రావు (పీజేఆర్) పంద్ర లతా సర్పంచ్ మాట్లాడారు. మండలంలోని గ్రామ పంచాయతీ ఘన్పూర్ గ్రామం చింతగూడలోని అంగన్‌వాడీ కేంద్రంలో బాలింతలకు శ్రీమంతాలు సూపర్‌వైజర్ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. బాలింతలకు అన్ని విధాలుగా అన్ని రకాల ఆహార పదార్థాలు ఇస్తునామన్నారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ మంజులత, మీరాబాయి, భూలక్ష్మి, అంగన్‌వాడీలు ఆశవర్కర్లు, మహిళలు పాల్గొన్నారు.

# శెనగ నూర్పిడి యంత్రంలో పడి యువకుడి మృతి

**- తానూర్ మండలం కర్బాల గ్రామంలో ఘటన**
**- శరీరం నుంచి వేరైన తల,మొండెం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : నిర్మల్ జిల్లాలోని ముధోల్ సర్కిల్లో గత నాలుగు రోజు ల్లో శెనగపట్టే నూర్పిడి యంత్రం లో ఇద్దరు యువకులు మృతిచెందారు. ముధోల్ మండలంలోని విఠోలి గ్రామంలో శెనగలు నూర్పిడి చేస్తుండగా యంత్రంలో పడి మధ్యప్రదేశ్కి చెందిన యువకుడి మృతి మరిచి పోకముందే మరో ఘటన జరిగింది. ముధోల్ సర్కిల్లో గల తానూర్ మండలం కర్బాల గ్రామంలో ఆదివారం రాత్రి ఇదే తరహా విషాద ఘటన జరిగి అదే రాష్ట్రానికి చెందిన మరో యువకుడు దుర్మరణం పాలయ్యాడు. కర్బాల గ్రామానికి చెందిన ఒక రైతు శెనగలను చేనులో నూర్పిడి చేస్తుండగా సంబంధిత యంత్రంపై పనిచేస్తున్న మధ్యప్రదేశ్కి చెందిన దినేష్(26) ప్రమాదవశాత్తు అందులో పడి మృతిచెందాడు. గతకొంత కాలంగా ఉపాధి కోసం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నూర్పిడి యంత్రంపై ఇక్కడికి వచ్చి పనిచేస్తున్నాడు. ఇందులో భాగంగానే ఆదివారం కర్బాలలో శెనగలను నూర్పిడి చేస్తుండగా యంత్రం లో పడి చుట్టు కుపోయాడు. దీంతో అతని శరీరం, తల ,మొండెం వేర్వేరుగా విడిపో యాయి. ఉ పాధి కోసం వచ్చిన యువ కున్ని నూర్పిడి యంత్రం ఉసు రుతీసింది. మృత దేహానికి సంబం ధించిన తల, మొండెం భాగా లను పోస్ట మార్టం నిమిత్తం తానూర్ పోలీసులు భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.



## త్వరలోనే విచారణ చేపడుతాం

**- జిల్లా కలెక్టర్ వరుణ్రెడ్డి**

నిర్మల్, ప్రభాతవార్త :



తప్పుడు ధృవీకరణ పత్రాలతో ప్రభుత్వ ఉద్యోగం పొందిన అభియోగాలపై స్థానిక ఇంచార్జి డిపిఆర్ఓ తిరుమలపై త్వరలోనే విచారణ చేపడుతామని జిల్లా కలెక్టర్ వరుణ్రెడ్డి అన్నారు. టియూడబ్ల్యూజే(ఐజెయు) ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదుచేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ త్వరలోనే విచారణ చేపడుతామని, నిజం రుజువైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. ఇందులో జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకగారి భూమయ్య, ఉపాధ్యక్షులు అశోక్, వేణుగోపాల్, జిల్లా కోశాధికారి వకుళాభరణం ప్రశాంత్, సహాయ కార్యదర్శులు రషీద్ అలం, నట్ల హన్మాండ్లు, సోషల్ మీడియా ఇంచార్జి యోగేష్ కుమార్, కార్యవర్గ సభ్యులు అమీన్ పటేల్, గఫూర్ తదితరులు ఉన్నారు.

## యాసంగి పంటకు నీరు అందక రైతుల పాట్లు

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో గత 3 సంవత్సరాలుగా అంబావాయి చెరువు తకింద వేసంగి పంటలు పండక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని సారంగాపూర్ మండల జడ్పిటిసి పత్తిరెడ్డి రాజేశ్వర్రెడ్డికి రైతులు విన్నవించారు. స్పందించి సోమవారం రోజున పంట కాలువలను పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ ఉప సర్పంచ్ దేవిముత్యం, బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ మాధవరావు, గంగారెడ్డి, రైతులు శేఖర్గౌడ్, సంతోష్, శేఖర్, ఈరన్న, భోజన్న తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో ప్రతిభకనబర్చిన భాష్యం విద్యార్థి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :




వరంగల్లో ఆదివారం నిర్వహించిన కరాటే ఛాంపియన్ షిప్ -2023 పోటీల్లో స్థానిక భాష్యం హైస్కూల్కు చెందిన యువన్ 8వ తరగతి విద్యార్థి అత్యంత ప్రతిభను కనబరిచి బ్రౌంజ్ మెడల్, ప్రశంసాపత్రాన్ని సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అందుకున్నారు. వీరిని డైరెక్టర్ ప్రియకపిల్, కరస్పాండెంట్ కౌశిక్, అధ్యక్షులు సుధాకర్రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రశాంత్, కరాటే మాస్టర్ మనీషాలు అభినందించారు.

## పంటనూర్పిడి సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలి

ముధోల్, ప్రభాతవార్త :



శెనగపంట నూర్పిడి సమయంలో జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు తీసుకోవాలని యంత్ర యజమానులకు ముధోల్ సీఐ వినోద్రెడ్డి సూచించారు. సోమవారం ముధోల్ మండల కేంద్రంలోని పోలీస్స్టేషన్లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో శెనగ నూర్పిడి యంత్ర యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూర్పిడి సమయంలో జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు యువకులు చనిపోయిన సంఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. యజమానులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. యంత్ర యజమానులకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ సమావేశంలో ముధోల్ ఎస్సై అక్కల తిరుపతి, యంత్ర యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే తనిఖీలు : డీఎస్పీ జీవన్రెడ్డి

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నేరాల నియంత్రణకే తనిఖీలు నిర్వహిస్తున్నామని నిర్మల్ డీఎస్పీ జీవన్రెడ్డి అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో సోమవారం రోజు పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. సరైన పత్రాలు లేని 45 వాహనాలు, ఒక ఆటోను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు శాంతి భద్రతలపై ధైర్యం కల్పించేందుకు ఈ తనిఖీలు చేస్తున్నట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో పట్టణ సీఐ మల్లేష్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వివిధ శాఖల అధికారులతో సమీక్ష

సారంగాపూర్, ప్రభాతవార్త :

సారంగాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్రెడ్డి, ఎంపిడివో సరోజ, ఎంఈవో మధుసూదన్, నాగేశ్వర్రావు, విజయగౌరీ, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ

ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ మండలంలోని తరోడా గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మంజూరైన రూ.5 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ఖాన్, గ్రామ సర్పంచ్ శ్వేత రవి కిరణ్ గౌడ్లు భూమిపూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ గ్రామాల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు బండారి గంగాధర్, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ సురేందర్రెడ్డి, నాయకులు ఆరిఫ్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## గుండెపోటుతో ఒకేరోజు ఇద్దరు మృతి

ముధోల్, ప్రభాతవార్త :



ముధోల్ మండలం చించాల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. ఆదివారం గ్రామంలో రెండుగంటల వ్యవధిలోనే ఇద్దరు గుండెపోటుతో మృతిచెందినట్లు స్థాని కులు తెలిపారు. ఉన్నట్లుండి లక్ష్మణ్(33), రఘు(39) అనే వ్యక్తులు మృతిచెందారు. దీంతో రెండు కుటుంబాల్లో విషాదఛాయలు అలు ముకున్నాయి.

## మీలో లక్షాధికారి ఎవరూ కార్యక్రమానికి శ్రీకారం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీయడానికి నిర్మల్ పట్టణానికి చెందిన తన్నూరు వెంకట్రావు దంపతులు మీలో ఎవరూ లక్షాధికారి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న వారిని ప్రోత్సహించేందుకు క్విజ్ పోటీలు ప్రారంభించారు. 74 ఉన్నత పాఠశాలల నుంచి 415 మంది విద్యార్థులు పాల్గొనగా వీరికి 3 సార్లు రాత పరీక్ష నిర్వహించి వడపోత చేయగా చివరగా 14 పాఠశాలలకు చెందిన 20 మంది విద్యార్థులు తుది పోటీకి అర్హత సాధించారు. 11 రౌండ్ల తుది పోటీలో మగ్గిడి సిద్దార్థ (జడ్పిహెచ్ఎస్ మస్కాపూర్) మొదటిస్థానంలో నిలిచి రూ. లక్ష నగదు బహుమతిగా అందుకున్నారు. ద్వితీయ, తృతీయ స్థానాల్లో వరుగా హర్షవర్ధన్ (జడ్పిహెచ్ఎస్ పొన్కల్), సౌజన్య (జడ్పిహెచ్ఎస్ లింగాపూర్) నిలిచి రూ.50 వేలు, రూ.30 వేల నగదు బహుమతిగా గెలుచుకున్నారు. వీరిని సోమవారం జిల్లా కలెక్టర్ వరుణ్రెడ్డి తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి ఆశీర్వదించారు. జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రభుత్వ బడుల్లో చేపట్టడం శుభపరిణామమన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన వెంకట్రావు దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డా.ఎ.రవీందర్రెడ్డి, సెక్టోరల్ కో ఆర్డినేటర్ నాగుల రవి, కార్యక్రమ నిర్వాహకులు వెంకట్రావు దంపతులు, విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అఖండ శివనామ సప్తహాలో పాల్గొన్న రామారావు పటేల్

ముధోల్, ప్రభాతవార్త :



తానూర్ మండలంలోని తొండాల గ్రామంలో అఖండ శివనామసప్తహా కార్యక్రమం ఆధ్యాత్మిక చింతనతో కొనసాగుతుంది. ఈ సందర్భంగా సోమవారం ముధోల్ నియోజకవర్గ బీజేపీ నాయకులు పవార్ రామారావు పటేల్ పాల్గొని శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సప్తహా కమిటి వారు శాలువతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ నాయకులు శివాజీ పటేల్, చక్రధర్ పటేల్, తాటివార్ రమేష్, సోమనాథ్, లక్ష్మణ్రెడ్డి, హోరె జ్ఞానేశ్వర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు లక్ష్యాలను నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రజల కంటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమంలో భాగాంగా జిల్లాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలను లక్ష్యాలను నిర్ధేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. సోమవానం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, ట్రైనీ కలెక్టర్ గౌతమి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధిఆకరి డా॥జి.సి సుబ్బారాయుడుతో కలిసి వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు 2వ విడుత కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 1లక్ష 53వేల 342 మందికి పరీక్షలు నిర్వహించి 34వేల 85 మందికి రీడింగ్



గ్లాసులు పంపిణీ చేయడం జరిగిందని, 26వేల 807 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసులు కొరకు పంపిణి చేయడం జరిగిందని, జిల్లాలో ఇప్పటి వరకు అందిన 2వేల 243 ప్రిస్క్రిప్షన్ గ్లాసులను లబ్ధిదారులకు అందించడం జరిగిందని తెలిపారు. కంటి వెలుగు శిబిరాల నిర్వహణ, లక్ష్యాల సాధనలో వైద్యాధికారులు, సిబ్బంది పని తీరు అభినందనీయమని తెలిపారు. జిల్లాలోని 112 గ్రామపంచాయతీలు, 55 వార్డులలో కంటి వెలుగు శిబిరాల లక్ష్యాలు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అందించవలపిన ప్రిస్క్రిప్షిన్ గ్గాసులను త్వరితగతిన అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశింఆచరు. కంటి వెలుగు శిబిరాలలో లక్ష్యాలను పూర్తి చేయడానికి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో 18సం॥లు నిండిన ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వహించుకునేలా చర్యలు తీసుకోవాలని, వైద్యాధికారులు సమయపాలన పాటించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోఒ అందుబాటులో ఉండాలని ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం ఇవ్వకుడదని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా॥సుబ్బారాయుడు, ప్రోగ్రాం అధికారులు డా॥ నీరజ, డా॥ అనిత, డా॥ విజయ పూర్ణిమ, డా॥విజయనిర్మల, డిడి.ఎంలు బుక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఏసీబీ ట్రాప్‌లో మార్కెటింగ్ శాఖ అధికారిణి కే.శారద

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా కొనుగోలు శాఖ అధికారిణి కే.శారద, హనుమాన్ కాటన్ ఆగ్రో ఏజెన్సీ లైసెన్స్ కోసం విశ్వేశ్వర వద్ద నుంచి సోమవారం రూ.65000 లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ డిఎస్పి భద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటన్ ఆగ్రో ఏజెన్సీ లైసెన్స్ రెన్యువల్ కోసం విశ్వేశ్వర అనే స్థానిక వ్యాపారి దరఖస్తు చేసుకోగా సదరు అధికారిణి రూ. ఒక లక్ష లంచం డిమాండ్ చేసింది. ఈ ఒప్పందం ప్రకారం బాధితుడు మొదటి దఫాగా రూ.15వేలు ఆమెకు ఇచ్చాడు ఆమెను బ్రతిమిలాడుకోగా మిగతా 85వేల నుండి 20,000 తగ్గించి 65000 ఇవ్వమని బాధితునితో చెప్పింది. అనంతరం ఈ విషయమై ఈ నెల 14 న ఏసీబీ వ్యాపారి ఆశ్రయించాడు. ఈ మేరకు వల పన్నిన ఏసీబీ అధికారులు వ్యవసాయ మర్కెట్ కమిటీ ఆఫీస్‌లో వ్యాపారి నుంచి రెండో దఫాగా రూ.65వేల లంచం తీసుకుంటుండగా ఆమెను ఈ రోజు చాఖచక్యంగా పట్టుకున్నారు. సాంకేతిక రిపోర్టు ద్వారా నేరం రుజువైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి కరీంనగర్‌లోని అనీషా కోర్టు రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పి భద్రయ్య తెలిపారు.



లక్షల్లో జీతాలు తీసుకునే అధికారులు ఇలాంటి వుహ్యమైన పనులకు పాల్పడడం బాధా కరం. ఇలాం టి సం ఘటనలు కొత్తేమి కాక పోయిన, అధిక సంపా దన కోసం ఇలాంటి అక్ర మార్గ నకు పాల్పడడం, సమాజంలో తలదిం చుకునేలా ప్రవర్తిం చడం ఇకముందైనా పున రావృతం కాకుండా మిగతా అధికారులకు కనువిప్పు కలుగుతుందేమో వేచి చూడాల్సిందే.

## కరాటేలో నస్పూర్ చిన్నారుల ప్రతిభ

నస్పూర్, ప్రభాతవార్త



కరాటే పోటీల్లో నస్పూర్ ఏరియా శ్రీ కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు మోడల్స్ సాధించిన మంచి ప్రతిభ చూపెట్టారు. ఆదివారం ఛాంపియన్‌షిప్ కరాటే స్కూల్ బెల్లంపల్లి వారు నిర్వహించిన పోటీల్లో షస్ట్ నేషనల్ ఇన్విటేషన్ ఓపేన్ కరాటే ఛాంపియన్ షిప్ 2023 ఆధ్వర్యంలో నమని అక్షర గోల్డ్ మెడల్, ముదం వరుణ్ సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. విద్యార్థిని విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ బత్తిని దేవన్న, కరాటే మాస్టర్ పోచంపల్లి వెంకటేష్, టీచర్స్ అభినందించారు.

## రేషన్ డీలర్ల మాయజాలం

మందమర్రి, ప్రభాతవార్త

మందమర్రి పట్టణంలోని అంగడి బజార్ రామన్ కాలనీ శాంతినగర్ మొదలగు ఏరియాలలో రేషన్ డీలర్లు కొత్త రకం దందాను ప్రారంభించారు ప్రజలకు రేషన్ బియ్యం పోయకుండా కొన్ని రేషన్ దుకాణాలలో ఆన్‌లైన్ ప్రాబ్లమ్ అని, మరికొన్ని దుకాణాలలో బియ్యం రాలేదని చెపుతూ ప్రజలకు కిలో తొమ్మిది రూపాయాల చొప్పున నగదు చెల్లిస్తున్నారని తరువాత వారు ఆ బియ్యాన్ని వారి ఇష్టమైన రేటుకు అమ్ముకుంటున్నారని రేషన్ బియ్యం అక్రమ అమ్మకాలను డీలర్లే ప్రోత్సహిస్తున్నారని ఈ విధంగా చేయడం వలన సామన్య ప్రజలు ఏ విధంగా బతుకుతారని కాలనీ వాసులు సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడం జరిగింది. దీనిపై సంబంధిత అదికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరుచున్నారు.

## జాతీయ స్థాయి తైక్వాండో ఎంపికైన జిల్లా విద్యార్థులు

మంచిర్యాల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో హదరాబాద్‌లోని ఘట్‌కేసర్ యందుగల శ్రీవాసవి పంక్షన్‌హాల్లో నిర్వహించిన నేషనల్ సెలక్షన్స్ ట్రాయల్స్‌లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపిక అయిన జిల్లా తైక్వాండో విద్యార్థులు సబ్ జూనియర్ విభాగంలో యూ/50 జిల్లపెల్లి విజయ్ చంద్రప్రసాద్(విష్ణు), సీనియర్ విభాగంలో యూ/58 ఎం.సుజిత్ , సీనియర్ పూంసే విభాగంలో ఆర్.రోహిత్, వీరు వచ్చేనేల తేదీ 24.03.2023 నుండి 26.03.23 వరకు తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా(టిఎఫ్ఐ) రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్ రాజదానిలో నిర్వహిస్తున్న జాతీయస్థాయి టోర్నమెంట్లో పాల్గొంటారని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అయిన పిడిబుచ్చి రామారావు, మాస్టర్ జిల్లపెల్లి వెంకస్వామి తెలిపారు. జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ కోచ్‌లు, మండ శ్రీనివాస్, ఆకిరెడ్డి శ్రావణ్ కుమార్, జంగపల్లి అజయ్, జి. అరుణ్. పి. ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## 7వ వార్డులో కంటి వెలుగు ప్రారంభం

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

పురపరిధిలో 7వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌సర్సన్ జంగం కల సోమవారం రోజున ప్రారంభించారు. వార్డులోని ప్రైమరీ పాఠశాలలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వార్డు కౌన్సిలర్ పొలం సత్యం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సభ్యులు అందరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ ఇంచార్జ్ సీనియర్ నాయకులు గాండ్ల సమ్మయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకట్ నారాయణ, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త



## వైద్య విద్యార్థిని ప్రీతి మృతి చాలా బాధాకరం

వేమనపల్లి, ప్రభాతవార్త



ర్యాగింగ్ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యయత్నం చేసిన కిమ్స్ పీజీ వైద్య విద్యార్థిని ధరావత్ ప్రీతి మృతి చెందడం చాలా బాధాకరమని ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నాయకులు దుర్గం మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ వైద్య విద్యార్థి సైఫ్ తనను వేధిస్తున్నాడని ప్రీతి పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని ప్రిన్సిపల్, హెచ్‌వోడి, స్థానిక పోలీసులపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గిరిజన కుటుంబానికి చెందిన ప్రీతి ఎన్నో కష్టాలను అనుభవించి ప్రతిష్టాత్మక వైద్య విద్యను కొనసాగిస్తు సైఫ్ వేధింపులకు తాళలేక నిష్క్రమించడం చాలా విషాదకరమన్నాడు. ప్రీతి పై కక్ష కట్టి మానసికంగా వేధిస్తూ ఈ రోజు తన చావుకు కారణమైన సైఫ్‌పై వెంటనే హత్య నేరం కేసు నమోదు చేసి వాచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ప్రీతి లాంటి విద్యార్థుల అర్థాంతరంగా జీవితం ముగించకుండా కాపాడవలసిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు.

## బుగ్గ రాజ రాజేశ్వర ఆలయ సన్నిధిలో అన్నదానం

బెల్లంపల్లి, ప్రభాతవార్త



బుగ్గ రాజ రాజేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో అన్నదానం సోమవారం రోజున ప్రత్యేకంగా హనుమాన్ స్వాములకు(అన్నదానం) బిక్షపెట్టడం జరిగింది. అన్నదాత బెల్లంపల్లి వాస్తవ్యుడు గందె శ్రీనివాస్ స్వప్న దంపతుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరెక్టర్ అభినవ సంతోష్ కుమార్, సేవకులు లక్ష్మణ్, గణపతి, వంట మాస్టర్ గందె రాజమొగిలి దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ప్రతి సోమవారం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ డైరెక్టర్ అభినవ సంతోష్ కుమార్ తెలియజేశారు.

## అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం

### -తలకు గాయం తగిలి అక్కడికక్కడే యువకుడు మృతి

జన్నారం, ప్రభాతవార్త



అంత్యక్రియలకు వెళ్లి తిరిగి వస్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో జరిగింది. అదనపు ఎస్ఐ రాథోడ్ తానాజీ నాయక్ తెలిపిన వివరాల ప్రకారం జన్నారం మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన దాసరి స్వప్న-శ్రీనివాస్ దంపతుల కుమారుడు దాసరి తరుణ్(22) ఆదివారం రోజున ఇటీవలే మృతి చేందిన ఎంబిబిఎస్ విద్యార్థి దాసరి హర్ష అంత్యక్రియల కార్యక్రమానికి చింతగూడ గ్రామం వెళ్లి రాత్రి తిరిగి వస్తుండగా మార్గమధ్యంలో సుమారు 11గంటల ప్రాంతంలో బోమ్మెన మూలమలుపు వద్ద మోటరు సైకిల్ అదుపుతప్పి కిందపడడంతో తరున్ తలకు బలమైన గాయం తగిలి అక్కడిక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కగానొక్క కొడుకు మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.కొడుకు చితికి నిప్పు పెట్టిన తల్లి, తండ్రి శ్రీనివాస్ ఉపాధి నిమిత్తం విదేశాల్లో పనిచేస్తుండడంతో అంత్యక్రియలకు హాజరుకాలేక పోయేసరికి తండ్రి స్థానంలో తల్లి స్వప్నే తలకొరివి పెట్టింది. ఈ సంఘటన గ్రామస్థులను కలచివేసింది.

# ప్రజల అభివృద్దే తెలంగాణ ప్రభుత్వం ధ్యేయం

## -రాష్ట్ర అటవీశాఖ మంత్రి అల్లోల ఇంధ్రకరణ్‌రెడ్డి

దహెగాం,ప్రభాతవార్త :



ప్రజలందరి అభివృద్దే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర అటవీ,దేవాదాయశాఖ మంత్రి అల్లో ఇంధ్రకర్‌రెడ్డి అన్నారు. దహెగాం, పెంచి కల్‌పేట్ మండలాల మధ్య పెద్దవాగు వంతెన వద్ద తునికాకు సేకరణ రాయల్టీ చెక్కుల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. దహెగాం,పెంచి కల్‌పేట్ మండలాలకు తునికాకు సేకరణ చేసిన కుటుంబాలకు సోమవారం చెక్కులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాఉడతూ అటవిని సంరక్షిస్తే అందరూ బాగుంటారని, అటవి ఉంటేనే ప్రజలందరూ సురక్షితంగా ఉం టారని అన్నారు. తునికాకు సేకరణ పతకం వేసవి కాలం ఉంటుందని ది పేద గిరిజనులకు సహాయం చేసే సామాజిక సంక్షేమం అని, ఒక్కో కుటుంబం సీజన్‌లో 5 వేల నుండి 10 వేల రూపాయలు సంపాదిస్తారని, తునికాకు సేకరణ ప్రతీ సంవ త్సరం దాదాపు రెండు నెలల పాటు కొనసా గుతుందని, నియో జకవర్గంలో 10 వేల నుండి 12 వేల మంది కూలీలు ఇందులో పాల్గొం టారని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో తుని కాకు సేకరణకు గాను 14 యూనిట్స్ ఉన్నాయని 2023వ సంవత్సరం బీడి లీప్ సీజన్‌లో నియో జకవర్గంలో 9 యూనిట్స్ అమ్మ కానికి ఉన్నా యని, ఒక స్టాండర్డ్ బ్యాంక్‌లో 1000 బీడి ఆకులు ఉంటాయని, ఒక్కో కట్టాలో 50 ఆకులు ఉంటాయని అన్నారు. కుమ్రం భీం ఆసిపాబాద్ జిల్లాకు సంబంధించిన 31.58 కోట్లు, నియోజ కవర్గంకు సంబంధించిన 26.98 కోట్లు చెల్లిస్తుదని అన్నారు. సిర్పూర్ నియోజక వర్గంలోని ఏడు మండలాల్లోని 14 నోటిఫైడ్ బీడి లీఫ్ యూనిట్లు ఉన్నాయని అన్నారు. 2016 నుండి 2021 సంవత్సరాలకు తునికాకు సేకరణ వలన జిల్లాలో 63.573 కుటుంబాలు, సిర్పూర్ నియోజకవర్గంలో 48.418 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్దిదారులు లబ్ది పొందుతు న్నాయని అన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ రైతు బంధు ద్వారా 624 కోట్లు, రైతు భీమా ద్వారా 43.75 లక్షలు, కళ్యాణలక్ష్మి 100 కోట్లు, పెన్షన్ ద్వారా 436 కోట్లు ఇచ్చిందన్నారు. గిరవెల్లి యూనిట్స్‌లో 11 కల్లాలకు కళ్లేదారులకు సాలరీస్ కాలేదని వాటిని వచ్చే విధంగా చూడాలని ఫారెస్టు అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు కలెక్టర్ హేమంత్ సహదేవరావు, సబ్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి, జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, అటవీ సంరక్షణ అధికారి వినోద్‌కుమార్; డీఎస్పి కరుణాకర్, ఆయా మండాలల ఎస్ఐలు, దహెగా జడ్పిటిసి రామారావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సంతోష్‌గౌడ్, పెంచికల్‌పేట్ జడ్పిటిసి, ఆయా మండలాల సర్పంచ్‌లు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, ఆయా బీఆర్ఎస్ నాయకులు భీమన్న, బండు, శ్రీనివాస్, సంతోష్, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోడు రైతులకు త్వరలో సీఎం చేతుల మీదుగా పట్టాల పంపిణి

## -రాష్ట్ర మంత్రి అల్లోల ఇంధ్రకరణ్‌రెడ్డి

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :





తెలంగాణలో పోడు వ్యవసాయం సమస్య లేకుండా పరిష్కరిస్తామని , పోడు రైతులకు త్వరలోనే సీఎం చేతుల మీదుగా పట్టాలు పంపిణి జరు గుతుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ,దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్ర కరణ్‌రెడ్డి అన్నారు. సోమవారం చింతల మానేపల్లి మండల కేంద్రంలో అటవీశాఖ ఆధ్వరనంయలో చేపట్టిన 2016 నుండి 2021 వరకు తునికాకు సేకరణ నికర ఆదాయం బోనస్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ చాహత్‌బాజ్‌పాయి, సీసీఎఫ్, ఆర్‌యం డోబ్రియల్, సిర్పూర్, ఆసిపాబాద్ ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కుతో కలిసి లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూచెట్లను కాపాడు కోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అడవుల వలన మానవాలికి ఎంతో లాభం చేకూరు తుందని, ప్రభుత్వం అటవీశాతం పెంచేందుకు అనేక మార్గాల ద్వారా కృషిచే యడం జరుగు తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 277.88 కోట్ల రూపాయల బోన్ (నెట్ రెవెన్యూ,) చెల్లింపు ప్రక్రియ సిర్పూర్ నియోజవర్గం నుండి ప్రారంభం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్య్రమంలో 50 మందికి చెక్కుల పంపిణి జరిగిందని, లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాల్లోనే బోనస్ డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. 2023వ సంవత్సరం తునికాకు సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 19 జిల్లాలో 225 యూనిట్లతో తునికా కును అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అటవీశాఖ విక్రయించడం జరుగుతుందని, జిల్లాలో 63 వేల 573 మంది లబ్దిదారులకు నియోజకవర్గంలో 2016 నుండి 2021 వరకు 14 యూనిట్ల ద్వారా 48 వేల మంది కూలీలకు సుమారు 27 కోట్ల రూపాయల రాయల్టీ చెక్కులు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు. ఈ సీజన్‌లో 2.27 లక్షల స్టాండర్డ్ బ్యాగుల తునికాకును సేకరించడం లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని మే నెల చివరి వరకు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మాట్లాడుతూ ప్రభుత్వం ఈ సంవత్సరం నుండి తునికాకు కట్టకు 2.05 రూపాయల నుండి 3 రూపాయలు పెంచడం చాలా సంతోషంగాఉందని, బడుగు బలహీన వర్గాల కూలీలకు ఆదాయం పెంపొందుతుందని, అటవీ సేకరణ యూనిట్ల సంఖ్యను పెంచాలని కోరారు. అడవికి, వన్యప్రాణులకు ఎలాంటి హాని జగరకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సిర్పూర్‌లోని భీమన్న గుడి వద్ద అర్బన్ పార్క్ మంజూరు చేయడం చాలా సంతోషంగా ఉందని , త్వరలోనే అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు పంపిణి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశ్యాఖ అధికారులు వినోద్‌కుమార్, శివ అశీష్‌సింగ్, మండల ప్రజా ప్రతినిధి నానయ్య, జడ్పిటిసిలు పుష్పలత, శ్రీదేవి, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, వైస్ చైర్మన్ డోకె రాజన్న, డీసీఎంఎస్ చైర్మన్ కొముర౦ మాంతయ్య, వైస్ చైర్మన్ తోంబ్రే మారుతి, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, సంబంధితశాఖల అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఈస్‌గాం మహాశివరాత్రి జాతర ఆదాయం రూ. 18,62,120

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని ఈస్‌గా శివమలయంలో ఆలయంఓ మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించిన జాతర మహోత్సవముల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదిలాబాద్ డివిజన్ పరిశీలకుడు యం.రాజమొగిలి పర్యవేక్షణలో నిర్వహించడం జరిగిందని కార్యనిర్వహణాధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా తెలిపారు. జాతర మహోత్సవముల సందర్భంగా మొత్తం ఆదాయం రూ. 18,62,120 వచ్చిందన్నారు. ఇందులో సులభ దర్శనం ద్వారా 2,54,000, ప్రత్యేక దర్శనం ద్వారా 1,56,450, ప్రత్యేక అభిషేకం ద్వారా 10,050, బహిరంగ వేలం ద్వారా 10,22,000 ద్వారా ఆదాయం రాగా హుండీల లెక్కింపు ద్వారా 4,19,620 ఆదాయం వచ్చిందన్నారు. గత సంవత్సరం



మొత్తం ఆదాయం రూ. 18,08,485 రాగా ఈ సంవత్సరం రూ. 18,62,120 వచ్చిందని గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం 53,635 రూపాయలు అదనంగా వచ్చిందన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇందారపు రాజేశ్వర్‌రావు, ఆలయ కమిటి సభ్యులు శివప్రసాద్, సిబ్బంది పి. శ్రీనివాస్‌చారి, రాజేశ్వర్, ఆలయ అర్చకులు ఇందారపు సంతోష్‌శర్మ, ముద్దు నరహరి శర్మ, అరోణోదయ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, భక్తులు పాల్గొనగా లెక్కింపు సందర్భంగా ఈస్‌గాం పోలీస్ సిబ్బంది లింగన్న బందోబస్తు చేపట్టారు.

## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# చింతగూడలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్దిక్, సర్పంచ్ ఆత్రం సంజీవ్, మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్ పాల్గొన్నారు. ఈ సందదర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోందని, కంటి వెలుగు శిబిరాలకు ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తున్నారని అదే స్థాయిలో సిబ్బంది పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు, కళ్లద్దాలు అందజేస్తున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శిబిరాలకు వృద్దులు, పేదలు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని అన్నారు. అంధత్వ రహిత తెలంగాణనే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని అన్నారు.కంటి వెలుగు శిబిరంలో ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు, శస్త్రచిక్సితలు, మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఎంఓ సహజ, ఆప్తమాలజిస్టు ఎస్.రాకేష్, సూపర్‌వైజర్ యువరాజ్, డీఈఏ ఇ.మౌనిక, ఎన్‌ఎంలు ప్రనవి,రాజేశ్వరి, గ్లోరీ, ఆశా వర్కర్లు పి. భారతి,జె.భారతి, పంచశీల,కె.లక్ష్మి, చింతగూడ గ్రామ పంచాయతీ కార్యదర్శి హరీష్, వార్డు సభ్యులు పి.సుధాకర్, కారోబార్ కె.మహేష్, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# నట్టల నివారణ మందుల పంపిణి

వాంకిడి,ప్రభాతవార్త :



వాంకిడి మండలంలోని ఖిరిడి గ్రామ పంచాయతీ పరిధిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మేకలకు,గొర్రెలకు ఉచిత నట్టన నివారణ మందుల పంపిణి కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల వైస్ ఎంపీపీ సెండే రాజ్‌కుమార్, సర్పంచ్ సెడ్మకె గంగారాం, మండల పశువైద్య సిబ్బంది గణపతి, రాజు, నరేష్, వినోద్,ఇమ్రాన్‌ఖాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్విజ్ పోటీలు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిం చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.లక్ష్మినర్సింహం తెలిపారు. కళాశాలలో సైన్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు జాతీయ సైన్స్ దినోత్సవం రోజున బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాధులను సత్వరమే పరిష్కరించాలి





- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 25 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజావాణి కార్యక్రమం వేదికగా అధికారులు భావించాలన్నారు. అర్జీలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్, ఇంచార్జి డిఆర్వో శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ గతిని మార్చింది సైన్స్ మాత్రమే : జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రపంచ గతిని మార్చింది సైన్స్ మాత్రమే అని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు.జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థలో జనవిజ్ఞాన వేదిక విద్యార్థులకు అవగాహన కల్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ ప్రజలందరు విద్యార్థులందరూ మూఢ విశ్వాసాలు మూఢ నమ్మకాలు వీడి,ప్రశ్నించే తత్వాన్ని ,ప్రశ్నించే వైఖరిని అలవాటు చేసుకోవాలని అన్నారు. నేటి అధునిక సాంకేతిక యుగంలో విజ్ఞాన శాస్త్రం లేకుండా సమాజాన్ని ఊహించలేము అన్నారు.ప్రతి విద్యార్థి కూడా సామాజిక శాస్త్రవేత్తగా ఎదిగి సామాజిక మార్పుకు కృషి చేసేవిధంగా ఉపాధ్యాయిలు పని చేయాలని పేర్కొన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుండి శాస్త్రీయ దృక్పథాన్ని ,శాస్త్రీయ వైఖరిని అలవరచుకోవాలని సూచించారు.సమాజంలో జరుగుతున్న స్థితి గతులను గుర్తింస్తూ చైతన్యవంతమైన మార్గంవైపు నడవాలన్నారు.మనం చదివే చదువును బట్టి కాకుండా తార్కికంగా ఆలోచనతో చదవాలన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, ఉపాధ్యాయిలను శాలువతో, మెమెంటోలతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, అంజనేయులు, జిల్లాగ్రంథాలయ సంస్థ కార్యదర్శి బుగ్గారెడ్డి, డాక్టర్ వంశీ, మీన రవి, గన్నమనేని శ్రీనివాస్ రావు, భూపాల్ రెడ్డి, శంకరయ్య, మల్లయ్య, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణిలో తెలిపిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ సమర్పించిన అర్జీలను పరిశీలన చేసి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని, తిరస్కరణకు గురైన దరఖాస్తుల విషయమై సవివరమైన వివరణతో దరఖాస్తుదారులకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తంలో 44 దరఖాస్తు రాగా, అందులో 32 దరఖాస్తులు రెవెన్యూ శాఖవి కాగా, 12 ఇతర శాఖలవని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులున్నారు.

## మార్చి 1 నుంచి 8 వరకు

# మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** మహిళా దినోత్సవ వేడుకలను జిల్లాలో మార్చి 1 నుంచి 8 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో మార్చి 1 నుంచి 8 వరకు వివిధ రకాల కార్యక్రమాలు ఏర్పాటు చేశామని, నూతన సాంకేతిక వినియోగిస్తూ వినూత్న పద్ధతులలో లింగ సమానత్వ సాధనకు కృషి చేయడం ఈ సంవత్సరం మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని కలెక్టర్ అన్నారు. మార్చి 1న లింగ సమానత్వం, మహిళా హక్కులపై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, మార్చి 2న లింగ సమానత్వంపై ప్రచారం, మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా అవగాహన కల్పిస్తూ టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్‌లపై ప్రచారం చేస్తామని, మార్చి 3న డ్రాయింగ్, ఎస్సే రైటింగ్, సింగింగ్, రంగోలి, డిబేట్ తదితర పోటీలను జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలల్లో కలెక్టరేట్‌లోని మహిళా ఉద్యోగులకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మార్చి 4న లింగ సమానత్వం, మహిళా హక్కులు, చట్టాలపై మండల స్థాయిలో వర్క్‌షాప్ నిర్వహిస్తామని, మార్చి 6న మహిళలు, బాలికలపై హింస నిర్మూలన, సమాజ స్థాపన కోసం ప్రమాణం చేస్తూ సంతకాల సేకరణ చేపడుతామని, మార్చి 8న మహిళా దినోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో కృషి చేస్తున్న మహిళలకు, గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సన్మానం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ప్రజావాణికి 202 దరఖాస్తులు

**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి 202 దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు జీవీ శ్యాం ప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్ లు స్వీకరించారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి 24, కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి 21, కరీంనగర్ రూరల్ తహసీల్దార్ కార్యాలయానికి 13, మిగిలిన శాఖలన్నింటికి కలిపి 144 దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులకు పరిష్కారం చూపే దిశగా బాధ్యత తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను అదనపు కలెక్టర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రియాంక, ట్రైనీ కలెక్టర్ లెనిన్ వాత్సల్ టోప్పో, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు రాజన్నకు తలనీలాలు సమర్పించి, పవిత్ర పుష్కరిణిలో పుణ్య స్నానాలు ఆచరించి దర్శనానికై క్యూలైన్లలో బారులు తీరారు. భక్తులు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారు.

# పెద్దపల్లి జిల్లా ప్రజాపరిషత్ డైరీ ఆవిష్కరణ



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా ప్రజాపరిషత్ డైరీని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు. పెద్దపల్లి జిల్లా సమగ్ర సమాచారంతో రూపొందించిన డైరీని హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో సోమవారం జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్‌తో కలిసి మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆవిష్కరించారు. డైరీ రూపొందించినందుకు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు మంత్రి కొప్పుల ఈశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ రేణుక, ధర్మారం జడ్పిటిసి పుస్కూరి పద్మజతోపాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కోరా స్కూల్‌లో సైన్స్‌డే

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పట్టణంలోని స్థానిక కోరా ఉన్నత పాఠశాలలో ఐకానిక్ సైన్స్ పేరుతో జాతీయ సైన్స్ డే సోమవారం నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల వర్కింగ్ మోడల్స్, వాటి పరికల్పనలు ప్రదర్శించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ట్రస్మా రాష్ట్ర ప్రెసిడెంట్ యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ..విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన పిల్లల్లోని నైపుణ్యాన్ని, ఆలోచనా శక్తిని పెంపొందిస్తుందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను అలవరుస్తుందని తెలిపారు. విద్యార్థులు వివిధ రకాల కాలుష్యాలు, వాటి నివారణ, మానవ శరీరంలోని గుండె, ఊపిరితిత్తులు, కిడ్నీల పని తీరు, కంటి పని తీరు, వాతావరణంలో మార్పులు పరిణామాలు, హైడ్రాలిక్ బ్రేక్, డ్రిప్ ఇరిగేషన్ వివిధ రకాల పనిముట్లు, వాటి పనితీరు గురించి వివరించారు. అనంతరం క్విజ్, డ్రాయింగ్ కాంపిటీషన్‌లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వర ప్రసాద్, రాం రెడ్డి, హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

